నవతెలంగాణ
డాక్టర్స్ డే
ప్రత్యేక సంచిక
సోమవారం /01 జూలై / 2024 / 12 పేజీలు





వైద్య వృత్తి ఎంతో గౌరవమైనది

నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధి :

వైద్యులు మన సమాజంలో అత్యంత ముఖ్యమైన, బాధ్యతగల వ్యక్తులుగా పరిగణించబతారు. అన్ని రకాల వ్యాధులు, వాటి లక్షణాలు, వాటికి చికిత్సల గురించి లోతైన జ్ఞానం కల్గి ఉంటారు. పగలు, రాత్రనక నిస్వార్ధంగా పనిచేస్తారు. డాక్టర్లు లేని మన జీవితాన్ని ఊహించుకోలేం. వైద్యుడు అంటే వ్యాదుల్ని నయం చేసే వాడని అర్థం. భారత వైద్య పిత అని వైద్య నారాయణ ధన్వంతరిని అంటారు. వైద్యానికి మూలం ధన్వంతరీకులు. ప్రస్తుత సమాజంలో వీరిని నాయిబ్రహ్మణులుగా పిలుస్తారు. వైద్యులు అనేక రకాలున్నారు. నాటు వైద్యులు, యునానీ వైద్యులు, ఆయుర్వేద వైద్యులు, హోమియోపతి వైద్యులు, ఆధునిక వైద్యులున్నారు. అందరికీ ఆరోగ్యం ముఖ్యం. అనారోగ్యం పాలైన వారిని ఆరోగ్యంగా మార్చడం వైద్యుల పని. ఎంతటి భయంకరమైన వ్యాధుల్లోనుంచైనా వైద్యులు రోగిని ప్రాణాలతో కాపాడుతారు. మరణానికి చేరువైన వారిని సైతం తిరిగి పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేస్తారు. మానవాళినే కబలించిన మమమ్మారి కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి పేషెంట్లకు వైద్యమందించిన గొప్ప త్యాగధనులు వైద్యులు. ఆలయాలు, మసీదులు, చర్చీలు, గురుద్వారాలు ఇలా సకల దేవాలయాలు మూతబడిన వేళ ఒక్క వైద్యాలయమే మనుషుల్ని కాపాడకల్గింది. అలాంటి వైద్యులు నిజంగా దేవుళ్లతో సమానమే. అమ్మ మనకి జన్మనిస్తే...ఏవైన ఆరోగ్య సమస్యలొస్తే కాపాడి డాక్టర్స్ మనకు పునర్జన్మనిస్తారు. అందుకే వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది. వైద్యులు మన జీవితాల్లో చాలా ముఖ్యం. వైద్య రంగంలో ఎంతో జ్ఞానాన్ని సంపాదించి ప్రజలకు సేవ చేస్తారు. సీజనల్ వ్యాధులు మొదలు దీర్ఘకాలిక రోగాలు, యాక్సిడెంట్స్ వంటి ఎమర్జెన్సీ సమయాల్లో వైద్యమందించి మనల్ని కాపాడే వైద్య వృత్తి ఎంతో గౌరవమైనది. రోగి యొక్క అనారోగ్యాన్ని నిర్ణయించడం, తగిన చికిత్స చేయడంతో పాటు వైద్యులకు అనేక బాధ్యతలుంటాయి. వైద్యుల వైఖరి చాలా మర్యాదగా ఉంటాలి. అతని తీరు అతని మాటలలో చర్యలలో ప్రతిభింబించాలి. రోగులు ఎల్లప్పుడు మర్యాదపూర్వకమైన వైద్యులనే ఇష్టపడతారు. అలాగే ఖచ్చితమైన సమాచారాన్ని అందించగలగాలి. ప్రతి ఒక్కరి పట్ల నిస్వార్ధ వైఖరి ఉండాలి. అలాంటి వైద్యులకు సంబంధించి 1991 జులై 1న ప్రతి ఏటా డాక్టర్స్ డే జరుపుకుంటారు. పశ్చిమబెంగాల్ రెండో ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బిధన్‌చంద్ర రాయ్‌కి గౌరవార్థం ఈ రోజుని జరుపుకుంటారు. ఆయన 1882 జులై 1న జన్మించారు. 1962 జులై 1న మరణించారు. బిధన్ చంద్ర రాయ్ తన సర్వీసులో ఎంతో మంది పేదలకు ఉచితంగా వైదయం చేశారు. ఆయన చేసిన సేవల్ని గురించి భారత రత్న లభించింది. వైద్య వృత్తికే వన్నెతెచ్చిన రాయ్ జీవితం వైద్యులందరికీ ఎంతో స్ఫూర్తిదాయకం. ప్రపంచం ఎన్నడూ తగినంత మంది వైద్యులను చూడలేదు. ప్రపంచాన్ని మెరుగైన ప్రదేశంగా మార్చడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా వైద్యులు, ఆరోగ్య సంరక్షణ నిపుణుల కొరత ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తుంది. ఇండియాలోనూ లక్షల మంది వైద్యుల కొరతను చవిచూస్తుంది. అందుకే వైద్య వృత్తికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. దేశంలో అనేక రాష్ట్రాలు వైద్య విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. మెడికల్ రంగంలో అత్యాధునిక పద్ధతులు వచ్చాయి. వాటిని అందిపుచ్చుకుని మెరుగైన వైద్యం అందిస్తున్న వైద్యులకు

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

- సీజనల్ వ్యాధుల నివారణకు రాపిడ్ టీమ్స్
- 80 శాతం సాధారణ ప్రసవాలు
- ప్రతి నెలా స్కానింగ్ సెంటర్స్ రిపోర్టు తనిఖీ
- క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ అమలు
- అనుమతిలేని ఆసుపత్రులు సీజ్...చట్టపర చర్యలు
- డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో డీఎంహెచ్ఓ డాక్టర్ గాయత్రిదేవి



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజారోగ్య పరిరక్షణ...ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖను పటిష్టంగా నడుపుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన అత్యాధునిక వైద్య సేవల్ని అందుబాటులో ఉన్నాయి. సరిపడ బెడ్స్, మందులు, డాక్టర్లు, వైద్య సిబ్బందిని సమకూర్చడం ద్వారా ప్రజల్లో సర్కార్ దవఖానాల పట్ల విశ్వాసం పెరుగుతోంది. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రతలు తీసుకుంటున్నాం. వ్యాధులు వ్యాపిస్తే తక్షణ వైద్య సేవలందించేందు జిల్లా వ్యాప్తంగా రాఫిడ్ ఫోర్స్ టీమ్స్ సిద్ధంగా ఉన్నాయి. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం విధిగా అనుమతులు పొందాలి. అనుమతిలేని ఆసుపత్రుల్ని సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవు. స్కానింగ్ సెంటర్స్ నెల నెలా రిపోర్టులు పంపాల్సి ఉంటది. 80 శాతం సాధారణ ప్రసవాలు చేయడం ద్వారా మహిళల ఆరోగ్య పరిరక్షణలో ముందడుగు పడుతోంది. డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైనది. వైద్య రంగంలో ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రీదేవి అన్నారు. జులై 1 డాక్టర్స్ డే సందర్భంగా ఆమె నవతెలంగాణ ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు.

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించబడుతున్నాయి. జిల్లాలో 30 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 246 ప్రాథమిక ఉప కేంద్రాలున్నాయి. వీటి ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు నిరంతరం వైద్య సేవలందించబడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 56 డాక్టర్ పోస్టులుండగా ప్రస్తుతం 46 మంది విధులు నిర్వహిస్తున్నాయి. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున ముందస్తుగా నివారణ చర్యలు తీసుకోబడింది. ఎక్కడైనా వ్యాధులు ప్రబలితే వెంటనే వైద్య సేవలందించి నివారించేందుకు జిల్లా వ్యాప్తంగా 280 రాఫిడ్ రెస్పాన్సడ్ టీమ్స్ సిద్ధంగా ఉన్నాయి. మందులు, ఇతర వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేయబడ్డాయి. జిల్లాలో ఏ ప్రాంతాలోనైనా జ్వరాలు ప్రబలితే రాఫిడ్ టీమ్స్ రంగంలోకి దిగి వ్యాధులు కట్టడిలోకి వచ్చే వరకు మెడికల్ క్యాంపులు పెట్టి సేవలందించబడుతుంది. ప్రస్తుతం న్యాల్‌కల్‌లో ఒక డెంగ్యూ అనుమానిత కేసు గుర్తించబడింది. జిల్లాలో ఎక్కడా డెంగ్యూ మలేరియా, చికెన్‌గున్యా వంటి కేసులు నమోదు కాలేదు. అదే విధంగా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల సమన్వయంతో పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా దోమల నివారణకు జాగ్రతలు తీసుకోబడుతున్నాయి. పాము, కుక్క కాటుకు గురైతే అవసరమైన అంటీ రాబిస్, అంటీ స్నేక్ ఇంజక్షన్స్ జిల్లాలోని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయి. 108,104 అంబులెన్స్ సేవలు కూడా నిరంతరం కొనసాగుతున్నాయి. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010 ప్రకారం జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ ఆసుపత్రులు విధిగా అనుమతులు పొందాలి. యాక్ట్‌ను అమలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా జహీరాబాద్, సదాశివపేట, నారాయణఖేడ్, సంగారెడ్డి, పటాన్‌చెరు, జోగిపేట, హత్నూరలో ప్రత్యేక టీమ్స్ తనిఖీలు నిర్వహిస్తున్నాయి. జిల్లాలో అనుమతుల్లేని ఆసుపత్రుల్ని గుర్తించి నోటీస్‌లు జారీ చేస్తున్నాం. జహీరాబాద్‌లో ఒక ఆసుపత్రిని సీజ్ చేశాం. జిల్లాలో 525 ఆసుపత్రులు అనుమతి పొంది నిర్వహించబడుతున్నాయి. ప్రయివేట్ ఆసుపత్రుల్లో విధిగా ధరల పట్టిక, వైద్య సిబ్బంది అర్హతలు, నైపుణ్యం, ఫైర్ సేఫ్టీ, పొల్యూషన్ వంటి విషయాల్లోనూ నిబంధనలు పాటించాలి. స్కానింగ్ సెంటర్ల విషయంలోనూ నిరంతర తనిఖీలు జరుగుతున్నాయి. ప్రతి నెలా విధిగా రిపోర్టు పంపాలి. అలా పంపకపోతే సీజ్ చేయబడుతుంది. సంగారెడ్డి పట్టణంలో ఇటీవల ఒక స్కానింగ్ సెంటర్‌ను సీజ్ చేశాం.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ స్వామిగౌడ్,
నవతెలంగాణ, సంగారెడ్డి



వానాకాలంలో కలరా, టైపాయిడ్, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలుతాయి. వర్షాభావ పరిస్థితుల వల్ల మురుగునీరు ఎక్కువగా చేరడం, చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రవంగా ఉండకపోవడంతో ఈగలు, దోమలు వృద్ధి చెందుతాయి. వీటిని నివారంచకపోవడంతోనే సీజనల్ వ్యాధులు ప్రబలుతాయి. విషజ్వరాలతో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వచ్చింది. వర్షపు నీరు చేరడం వల్ల డ్రైయినేజీ, మురుగుకాల్వల్లో దోమలు వృద్ధి వ్యాధులకు కారణమవుతున్నాయి. దోమలు కుట్టడం వల్ల మలేరియా డెంగ్యూ వంటి విష జ్వరాలు వస్తాయి. ఈగల వల్ల టైపాయిడ్, కలరా వ్యాధులు వ్యాపిస్తాయి. టైపాయిడ్, కలరా రాకుండా ఉండేందుకు మన చుట్టుపక్కల ప్రాంతాల్ని శుభ్రంగా ఉంచుకోవాలి. పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా జాగ్రతలు తీసుకోవాలి. కలరా వల్ల వ్యాంతులు, విరేచనాలు వస్తాయి. మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలు దోమల వల్ల వస్తాయి. నివారణ కోసం దోమల తెరలు, మస్కాకాయిల్స్ వాడాలి. మలేరియా, డెంగ్యూ జ్వరాలు వచ్చే ముందు కొన్ని లక్షణాలు గమనించాలి. వెంటనే వైద్యుల్ని సంప్రదించి తగిన చికిత్స పొందాలి. అలసత్వం వహిస్తే జ్వరం విషమంగా మారే ప్రమాదముంటది.

ఇప్పుడే పిల్లలు వద్దనుకుంటున్నారా..?

అనవసరమైన గర్భం వస్తుందన్న భయం ఉందా..?

నవతెలంగాణ-నర్సాపూర్



స్రీలు తనకు తామే ఎప్పుడు పిల్లల్ని కనాలి అని నిర్ణయించుకోగలిగినప్పుడే ఆరోగ్యంగా ఉంటారు. కొన్ని కుటుంబ నియంత్రణ పద్ధతులకు ఇతర ప్రయోజనాలు కూడా ఉంటాయి. ఉదా..1, కండోమ్స్‌తో హెచ్ఐవీ(ఎయిడ్స్) సంక్రమించకుండ కాపాడటం జరుగుతుంది. 2, హోర్మో పిల్స్ వల్ల రుతస్రావ సమయంలో నొప్పి, రుతుస్రావాన్ని క్రమబద్ధం చేయడంలో కూడా సహాయపడుతుంది.

కుటుంబ నియంత్రణ పద్ధతులు ఎలా పనిచేస్తాయి..?

స్త్రీ యొక్క అండాశయం నుంచి అండం ప్రతి నెలా విడుదలవుతుంది. ఆ అండం 24 గంటలు (ఒక పగలు, ఒక రాత్రి) మాత్రం జీవించి ఉంటుంది. పురుషుడి వీర్యకణాలు స్త్రీ శరీరంలో రెండు రోజుల వరకు జీవించి ఉంటాయి. ఇది గర్భం ధరించడానికి జరిగే క్రక్రియ. వీటిని విభిన్న మార్గాల ద్వారా మార్చి గర్జాన్ని నిరోధించవచ్చు. ఉదాహరణకు -1,బారియర్ విధానాలు (పురుషుల కండోమ్ స్త్రీల కండోమ్ డయాఫ్రమ్, సెర్వికల్ క్యాప్) స్త్రీ యొక్క అండాన్ని చేరకుండా పురుషుడి కణాన్ని నిరోధిస్తాయి. 2, హార్మోన్ల విధానాల ద్వారా (మాత్రలు, ఇంజక్షన్లు ఇంప్లాంట్స్) అండాశయం నుంచి అండాన్ని విడుదల చేయకుండా చేస్తోంది. 3, శస్త్ర చికిత్సల ద్వారా (స్టెరిలైజేషన్) పురుషుడి వీర్యకణాలను విడుదల చేయకుండా స్త్రీ అండంను కలవకుండా చేయవచ్చు.

బారియర్: పురుషులకు, స్త్రీలకు కండోమ్స్ డయాఫ్రమ్ సెర్వికల్ కాప్, స్పాంజీ మరియు స్పెర్మిసైడ్ (వీర్యకణాలను నాశనం చేసేది)

-లూబ్రికెంట్ (జారుడుద్రమ) వల్ల స్త్రీ,పురుషులిద్దరికీ వాడుకోవడం, సులభమవుతుంది. సౌకర్యంగా ఉంటుంది. వీర్యం సించిలో ఉండదిపోవడం వల్ల స్త్రీ శరీరంలోకి ప్రవేశించదు. -దీనివల్ల హెచ్ఐవీ (ఎయిడ్స్ వంటి వ్యాధులు వ్యాపించకుండా అడ్డుకోవచ్చు. స్పాంజ్, స్త్రీ కండోమ్స్

డయాఫ్రమ్ సెర్వికల్ క్యాప్ వంటివి స్రీలు వాడవచ్చు.

ఐయూసీడీ(కాఫర్ టీ)

-ఇది స్త్రీ (గర్భంలో పెట్టె చిన్న పరికరం

-ఇది 3 నుంచి 10 సంవత్సరాల వరకు పనిచేస్తుంది.

-దీని వలన కొంతమందికి వస్తే మీ ఆరోగ్య కార్యకర్త వద్దకు వెల్లగలరు.

హార్మోన్ పద్ధతితో కుటుంబ నియంత్రణ

ఇది 21 గోలీలతో కలిగి ఉన్న హర్మోన్లు. అండాశయం గుడ్డును గర్భాశయంలోనికి విడుదల చేయకుండా ఆపడం ద్వారా గర్భం రాకుండా నిరోధించవచ్చు. ఇవి స్త్రీ ప్రతిరోజు వేసుకవాల్సిన మాత్రలు. ఈస్ట్రోజన్, మరియు ప్రొజెస్టిన్ హార్మోన్లు ఉంటాయి. హార్మోన్స్ పద్ధతులు కొన్ని సందర్భాల్లో వాడకూడదని తెలుసుకోవచ్చు.

ఇంజెక్షన్లు:

ఇవి మూడు నెలలకు ఒకసారి తీసుకోవచ్చు. ప్రొజెస్టిరాన్ అనే హార్మోన్ వల్ల గర్భసంచి పొర మీద ఏర్పడే ప్రభావం వల్ల నియంత్రణ ఏర్పడుతుంది.

సహజ కుటుంబ నియంత్రణ

రుతుస్రావం క్రమబద్ధంగా ఉన్న వారిలో ఇవి మంచి ఫలితాలను ఇస్తాయి. నెలసరి యొక్క 8వ రోజు నుంచి 21వ రోజు వరకు దంపతులు దూరంగా ఉండవలసి వస్తుంది.

సెర్టిలైజేషన్

ఇది స్త్రీలు కానీ, పురుషులు కానీ చేసుకునే ఆపరేషన్. స్త్రీలకు చేసే ఆపరేషన్ ట్యూబుర్ని కత్తిరించుటం, లేక ట్యూబల్‌లైగేషన్) పురుషుడికి చేసే ఆపరేషన్‌ని వాసెక్టమీ అంటారు. ఇది శాశ్వత పద్ధతులు.

అత్యవసర కుటుంబ నియంత్రణ పద్ధతులు

వీటిని మరుసటి ఉదయం మాత్ర అని అంటారు. అరక్షిత సెక్స్‌లో పాల్గొన్న 3-5 రోజులలోగా వేసుకోవాలి. వీరు ఈ మాత్రలు వేసుకున్న సమయానికి ముందే మీరు గర్భం ధరించి ఉన్నటైతే మీ గర్భం ఆగదు.

ఆరోగ్యమే మహాభాగ్యం

రాయపోల్ వైద్యాధికారి డాక్టర్ మహారాజ్.
నవ తెలంగాణ- రాయపోల్



ఆరోగ్యమే మహాభాగ్యం అని మానవులు ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనినైనా చేయగలమని ఏదైనా సాధించగలమని రాయపోల్ వైద్యాధికారి డాక్టర్ బల్ల మహారాజ్ అన్నారు. సోమవారం జూలై 1వ తేదీన డాక్టర్స్ డే సందర్భంగా వైద్యవృత్తిలో విధులు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఎల్లప్పుడు ఆరోగ్యం పట్ల శ్రద్ధవహిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వానాకాలం ప్రారంభమైంది. కాబట్టి గ్రామాలలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ స్వీయ నియంత్రణ పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. సాధారణంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు దోమలు ఈగల ద్వారా సీజనల్ వ్యాధులు విష జ్వరాలు ఎక్కువగా వస్తుంటాయన్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఎవరికి వారు స్వీయ నియంత్రణ పాటించాలి. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సమతుల్య పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. వేడి వేడి ఆహార పదార్థాలను భోజనంలో తీసుకోవాలన్నారు. అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణాలు రక్షించుకోవచ్చన్నారు. ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉండకూడదని ప్రస్తుత కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా జబ్బులు వస్తున్నాయని కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. ఉరుకుల పరుగుల యాంత్రికరణ జీవితంలో జీవితంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడానికి సమయం లేకుండా పోతుంది. ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన ఆహారం, నీరు తీసుకోవాలన్నారు.

న్యూరో హాస్పిటల్లో ఆధునిక వైద్య చికిత్స

-గజ్వేల్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



గజ్వేల్ న్యూరో హాస్పిటల్లో అత్యధిక వైద్య చికిత్సలు ప్రజలకు అందిస్తున్నామని డాక్టర్ వై. శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆసుపత్రిలో ఆధునిక వైద్య చికిత్స, విస్తృతశ్రేణి డయాగ్నటిక్స్, సదుపాయాలు 24 గంటలు ఎమర్జెన్సీ వైద్యం అందుబాటులో ఉందన్నారు. అన్ని దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందిస్తున్నామన్నారు. పక్షవాతం, పిట్స్, వెన్నుముక, వ్యాధులకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నామన్నారు. సంగాపూర్ రోడ్‌లో పాత కూరగాయల మార్కెట్ ఎదురుగా ఆసుపత్రిని నిర్మించామన్నారు. పక్షవాతం, ఫిట్స్,వెన్నుముక, నరాలు, తలనొప్పి, మెదడు, మతిమరుపు, వ్యాధులకు చికిత్స చేస్తామన్నారు. ప్రతిరోజు న్యూరో పిజిషియన్‌తో అత్యంత నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. గజ్వేల్‌లో మొదటిసారిగా మెదడు, వెన్నుముక నరాల వ్యాధులకు ప్రత్యేక వైద్య చికిత్స గజ్వేల్ న్యూరో ఆస్పత్రిలో ఉందన్నారు. న్యూరాలజీ ల్యాబ్ అందుబాటులో ఉందని ఈ ఈజీ, వీడియో ఈఈజి కంప్యూటర్‌తో ఫిట్స్‌కు సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సీఎం అయ్యాక కూడా వైద్యం చేయడం మానలేదు



సర్జరీ కోసం ఎమర్జెన్సీ కాల్ అందుకున్న వెంటనే ఒక డాక్టర్ హడావుడిగా హాస్పిటల్ కి వచ్చి డ్రెస్ చేంజ్ చేసుకున్నారు. నేరుగా సర్జరీ బ్లాక్ లోకి వెళ్ళారు. అక్కడ వ్యక్తి గోడకు ఆనుకుని డాక్టర్ కోసం వెయిట్ చేస్తున్నాడు. డాక్టరును చూసిన వెంటనే కోపంగా "ఏంటి ఇంత ఆలస్యం..? నా కొడుకు ఇక్కడ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. నీకు కొంచెం కూడా బాధ్యత లేదా? ఇదే నీ బిడ్డ అయితే ఇంతే నింపాదిగా వస్తావా?" అని ప్రశ్నించాడు. దానికి డాక్టర్ నిర్లిప్తంగా ఓ నవ్వు నవ్వి " సారీ! నేను హాస్పిటల్లో లేను. బయట ఉన్నాను. ఎమర్జెన్సీ కాల్ అందుకున్న వెంటనే.. సాధ్యమయినంత త్వరగానే వచ్చాను.

మీరు స్థిమిత పడండి.. నేను ఉన్నాను అని ఆ తండ్రికి ధైర్యం చెప్పి ఆపరేషన్ ధియేటర్ వైపు .."

ఆ తండ్రి ఇంకా కోపంతో "శాంత పడాలా? నీ కొడుక్కే ఇలా జరిగి ఉంటే.. నువ్వు శాంతంగా ఉండగలవా?"

'నేను చెయ్యవలసింది చేయటానికి ప్రయత్నిస్తాను ..అని డాక్టర్ ఆపరేషన్ ధియేటర్ లోకి వెళ్లిపోయారు.

డాక్టర్ కొన్ని గంటల తరువాత వచ్చి తండ్రితో " మీ కొడుకు ఇప్పుడు క్షేమం. అని చెప్పి.. , జాగ్రత్తగా చూసుకోండి అని నర్స్‌కి ఆయనతో చెప్పండి." అని.. ఆ తండ్రి నుంచి సమాధానం కోసం ఆగకుండా బయటకు గబగబా వెళ్ళిపోయాడు.

ఆ తండ్రి నర్సుతో ఈ డాక్టర్ ఎందుకు అంత కఠినాత్ముడు. కొన్ని నిముషాలు కూడా ఆగకుండా వెళ్ళిపోయాడు అంటూ కోపంతో అన్నాడు.

నర్స్ కొన్ని నిముషాల తరువాత ... కన్నీళ్ళతో "ఆ డాక్టర్ గారి కొడుకు నిన్ననే ఒక రోడ్ యాక్సిడెంటులో చనిపోయాడు. మేము ఆయనకి ఫోన్ చేసినప్పుడు.. స్మశానంలో ఉన్నారు. మధ్యలో వచ్చి మీ కొడుక్కి ట్రీట్మెంట్ చేసి, మిగిలిన దహన సంస్కారాలు పూర్తి చెయ్యటానికి మళ్ళీ స్మశానానికే వెళ్లారు" అని చెప్పింది. ఆయనే డాక్టర్ బీ.సీ.రాయ్. మన భాధ్యతలను మనం సక్రమంగా నిర్వర్తిస్తూ పోవడమే మన కర్తవ్యం అన్న గొప్ప సందేశం డాక్టర్ బీ.సీ.రాయ్ బీవితం.

నేషనల్ డాక్టర్స్ డే

కని పెంచిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పించే గురువు తర్వాత దేవుడిగా భావించేది వైద్యుడినే. ఇంతటి మహోన్నత స్థానం కలిగిన వైద్యుల సేవలను, అంకితభావాన్ని స్మరించుకోవడానికి ఏటా ఒక రోజంటూ ఉంది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఏటా ఆ రోజున జాతీయ వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తోంది. దేశమంతా గర్వించే వైద్యుడిగా ఎదిగిన భారత రత్న, డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతి, వర్ధంతి అయిన జూలై 1ను 1991వ సంవత్సరం నుంచి 'నేషనల్ డాక్టర్స్ డే'గా ప్రకటించింది. వృత్తిరీత్యా వైద్యుడైన డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లోనూ చక్రం తిప్పారు. ఆ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా విశేషమైన సేవలందించారు.

బెంగాల్ సీఎంగా..

పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ (తూర్పు పాకిస్థాన్) విడిపోయిన కీలక సమయంలో (1948) బెంగాల్ సీఎం పదవిని ఆయన చేపట్టారు. సీఎం పదవికి ఆయన పేరును ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించింది. 1948 జనవరి 23 నుంచి 1962 జూలై 1 వరకు బెంగాల్ సీఎం పదవిలో బిధాన్ చంద్రరాయ్ కొనసాగారు. 1961 ఫిబ్రవరి 4న ఆయనకు భారతరత్న అవార్డు ప్రకటించారు. ఒక వైపు సీఎంగా ఉంటూనే.. మరోవైపు కోల్‌కతాలోని తన ఆస్పత్రిలోనూ వైద్యసేవలకు ఆయన అంకితమయ్యేవారు. రోజువారీగానే 1962 జూలై 1న (ఆయన పుట్టిన తేదీ కూడా ఇదే) తన ఆస్పత్రిలో వైద్య విధులను ముగించుకొని ఇంటికి వెళ్లిన చంద్రరాయ్ పుస్తకం చదువుతూనే తుదిశ్వాస విడిచారు.

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో

రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బెంగాల్‌లో మలేరియా విస్తరిస్తోంది. కానీ క్వినైన్ అందుబాటులో లేదు. బ్రిటీష్ ఆర్మీ కోసం కొనుగోలు చేసిన క్వినైన్ మార్కెట్ నుండి అదృశ్యమైంది. అప్పుడు బిధాన్ 'రే చాటిమ్ చెట్టు ఆకులతో మాత్రలు తయారు చేయమని చెప్పాడు. ఇది క్వినైన్ లాగా పని చేస్తుంది. మలేరియా రోగులు కోలుకుంటారు. బిధాన్ రాయ్ సలహా మేరకు చాటిమ్ చెట్టు ఆకులతో తయారు చేసిన మలేరియా మాత్రలు తయారు చేయబడ్డాయి. ఈ కొత్త 'క్వినైన్'తో చాలా మంది అనారోగ్యంతో చికిత్స పొందారు.

గాంధీజీ కోరిక మేరకు

1933లో మహాత్మాగాంధీ నిరాహార దీక్షలో ఉన్నప్పుడు.. ఆయన ఆరోగ్యం క్షీణించింది. ఆ సమయంలో మహాత్మా గాంధీ బీసీ రాయ్‌తో మాట్లాడుతూ.. "నేను మీ చికిత్స ఎందుకు తీసుకోవాలి? మీరు నాలుగు వందల మిలియన్ల మంది నా దేశస్థులకు ఉచితంగా చికిత్స చేస్తారా?" అని అడిగారు. అందుకు బీసీ రాయ్ స్పందిస్తూ.. " లేదు గాంధీజీ.. నేను అందరికీ ఉచితంగా చికిత్స చేయలేకపోవచ్చు. కానీ ఇక్కడ నేను మోహన్‌దాస్ కరంచంద్ గాంధీకి చికిత్స చేయడం లేదు.. నా దేశంలోని నాలుగు వందల మిలియన్ల ప్రజలకు ఎవరు ప్రాతినిధ్యం వహిస్తున్నారో ఆయనకు చికిత్స చేయడానికి వచ్చాను" అని చెప్పారు. కలకత్తా మేయర్‌గా ఉన్నప్పుడు బీసీ రాయ్.. ఉచిత విద్య, ఉచిత వైద్య సహాయం, నగరం యొక్క మెరుగైన పౌర సౌకర్యాలను విస్తరించారు. స్వాతంత్ర్యం అనంతరం ఆయనను బెంగాల్ ముఖ్యమంత్రిగా చేయాలని కాంగ్రెస్ భావించింది. కానీ బీసీ రాయ్ ఆ ప్రతిపాదనను తిరస్కరించారు. డాక్టర్‌గా కొనసాగాలనుకున్నారు. పాత్రికేయునిగా ఆయన సేవలు అందించారు. ఆ తర్వాత పెద్దల నిర్ణయంతో.. మనసు మార్చుకుని బెంగాల్ రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. బీసీ రాయ్ తన చివరి రోజు వరకు వైద్యుడిగా బెంగాల్ ముఖ్యమంత్రిగా పని చేస్తూనే ఉన్నారు.



మరణించడానికి ముందే తన కలకత్తా ఇంటిని నర్సింగ్‌హోమ్ నిర్వహణ కోసం విరాళంగా ఇచ్చారు.

రాష్ట్ర అభివృద్ధిపై జ్యోతిబసుతో చర్చలు

రాజకీయంగా ఎన్ని విభేదాలున్నా రాష్ట్ర అభివృద్ధి విషయంలో బీసీ రాయ్ బెంగాల్ లెఫ్ట్ ఫ్రంట్ నేత జ్యోతిబసును ఇంటికి ఆహ్వానించి మరి చర్చించే వారు. ఒక ముఖ్యమంత్రి, ఒక విపక్ష నేత ఎలా ఉండాలో, ఎలా ఉంటే రాష్ట్ర అభివీద్ధి జరుగుతుందో వీరి సుహద్భావ చర్చలు తెలియజేశాయి. ఆ తర్వాత సీపీఐ(ఎం) అగ్రనాయకులు జ్యోతిబసు సుధీర్ఘకాలం పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా పని చేశారు.

వైద్యసేవా సంస్థలను నెలకొల్పడంలో కీలకపాత్ర

డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ పేరొందిన ఫిజీషియనే కాదు, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు కూడా. ఆయన కోల్ కతా మెడికల్ కాలేజీలో చదువుకున్నారు. తరువాత సెయింట్ బార్థలమ్యూ హాస్పిటల్ లో పీజీ మెడిసిన్ కోర్సు చేశారు. అనంతరం రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్, రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ లో సభ్యత్వం సాధించారు. తాను చదువుకున్న కోల్ కతా మెడికల్ కాలేజ్ లోనే అధ్యాపకుడిగానూ పని చేశారు. పశ్చిమ బెంగాల్ లో జాధవ్ పూర్ టీబీ ఆస్పత్రి, చిత్త రంజన్ సేవా సదన్, కమలా నెహ్రూ మెమోరియల్ హాస్పిటల్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్, చిత్తరంజన్ సేవా సదన్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్, విక్టోరియా ఇన్‌స్టిట్యూషన్ వంటి అనేక ప్రతిష్మాత్మక వైద్యసేవా సంస్థలను స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు. మహిళలకు సామాజిక సేవ, నర్సింగ్‌లో శిక్షణ ఇప్పించడానికి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. పశ్చిమ బెంగాల్ లోని దుర్గాపూర్, బిధాన్ నగర్, అశోక్ నగర్, కల్యాణి, హబ్రా అనే ఐదు నగరాలను అభివృద్ధి చేశారు. దీంతో ఆయనకు 'ఆర్కిటెక్ట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్' అనే పేరు కూడా వచ్చింది.

ఆయన వీలునామా

చంద్రరాయ్ వీలునామాను అనుసరించి ఆయన ఇంటిని నర్సింగ్ హోంగా మార్చి, దానికి వాళ్ల అమ్మ అఘోర్ కామినీ దేవి పేరు పెట్టారు. బిహార్ లోని పాట్నాలో ఉన్న తన ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయంతో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక ట్రస్టును కూడా ఏర్పాటుచేశారు. దానికి తొలి ట్రస్టీగా ప్రముఖ జాతీయవాది గంగాశరణ్ సింగ్ ను నియమించారు. బీసీ రాయ్ నేషనల్ అవార్డును కూడా1962లో ఏర్పాటుచేశారు. వైద్యం, రాజకీయం, సైన్స్, ఫిలాసఫీ, సాహిత్యం, కళల రంగాల్లో సేవలందించే వారికి 1976 నుంచి ఈ అవార్డులు ప్రదానం చేస్తున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) ను స్థాపించడంలోనూ ఆయన ప్రధాన భూమిక నిర్వర్తించారు.

- అనంతోజు మోహన్ కృష్ణ

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





నవతెలంగాణ-మర్కూక్

బహిరంగ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమ త్తంగా ఉండాలని వైద్యులు పలు సలహాలు, సూచనలు చేస్తున్నారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులైన వెక్టార్ బోర్న్ డీసీజ్, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, బోధకాలు, మెదడు వాపుతో పాటు ఇతర వ్యాధులను అరికట్ట డానికి ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలను ప్రణాళికా బద్ధంగా చేపడతామని వైద్యాధికారులు తెలిపారు. అన్ని గ్రామాల్లో ఇళ్ల చుట్టూ, ప్రాంగణాల్లో నీరు నిల్వ ఉండకు ండా చూసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా మన్నారు. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ల నుంచి సరఫరా అవుతున్న తాగునీరు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అశావర్కులు ప్రతీ శుక్రవారం దోమల నివారణ కోసం డ్రైడే నిర్వహించి, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. నీరు నిలువ ఉన్న చోట అవసరమైన మందు పిచికారి చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా అందించే త్రాగునీటిలో కలుషితం లేకుండా చూడాలన్నారు. వ్యాధుల నివారణ కోసం పరిసరా ల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవసర మని పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని పాఠశాలలు, రెసిడెన్సియల్ హాస్టల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వర్షాకాలంలో వాతావం ణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధు లతో పాటు విషజ్వరాలు ప్రభలే అవకాశం అధికంగా ఉంటు ందని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కాచి వడగాచిన నీటిని తీసుకోవాలనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అధికారులు తెలిపారు.

50 నుంచి 60 మంది వరకు ఓపీ..

రోజువారిగా సుమారు 50 నుంచి 60 మంది వరకు ఓపీ ఉంటుందని వైద్యులు తెలిపారు. మర్కుక్ మండల పరి ధిలో 16 గ్రామాలున్నాయి. మర్కుక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ం పరిధిలో 15 గ్రామాలున్నాయి.ఇందులో జనభా సుమారు 20 వేల వరకు ఉంటారు. వరదరాజుపూర్ జగదేవ్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉంటుంది. మర్కుక్ ఆరో గ్య కేంద్రలో మండల వైద్యాదికారి ఒక్కరూ, స్టాఫ్ నం`ర్సులు ఇద్దరు, ఒక్క పార్మాసిస్టు, ఒక్క ల్యాబ్ టెక్నిషన్, ఒకఎం పీహెచ్‌వో, హెల్త్ అసిస్టెంట్,ఎఎన్ఎంలు ఇద్దరూ, అశా వర్క లు 20మంది, ఎఎల్ హెచ్‌పీఇద్దరూ విధులు నిర్వహిస్తున్నారు.

వ్యక్తిగత శుభ్రతను పాటించాలి

- మర్కుక్ వైద్యాదికారి డా.దీపా

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.తాగే నీళ్ళను కాచి వడబోసి తాగాలి.ఈ సీజన్ లో దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులైన మలేరియా, టైఫాం ఉడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, బోదకాలు, మెదడు వాపుతో వ్యాదులు ప్రబలే అవకాశాలుంటాయి.ఎప్పడిక్కపుడు వైద్యుల సలహాలు,సూచనలు పాటించాలి. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి. గ్రామాలలో ఇండ్ల చుట్టూ నీరు నిల్వ ఉండ కుండా చూసుకునే విధంగా ప్రజలు జాగ్రతలు తీసుకోవాలి. మిషన్ భగీరథ ద్వారా అందించే త్రాగునీటిలో కలుషితం లేకుం డా చూడాలన్నారు. వ్యాధుల నివారణ కోసం పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా ఎంతో అవసరమన్నారు.

ఎస్ఎన్ఆర్‌తోనే నాణ్యమైన సేవలు సాధ్యం

- 15 ఏండ్లుగా తక్కువ ధరకు మంచి వైద్యం
- 24 గంటల పాటు అత్యవసర సేవలు
- యేటా పేదల కోసం ఉచిత క్యాంపులు
- మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.నవీన్‌రెడ్డి



నవతెలంగాణ-అమీన్‌పూర్

గత 15 ఏండ్లుగా అతి తక్కువ ధరకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని ఎస్ఎన్ఆర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.నవీన్ రెడ్డి తెలి పారు. అమీన్‌పూర్ ప్రాంతంలో నాణ్య మైన వైద్య సేవలు అందించడం ఎస్ఎన్ఆర్‌కే సాధ్యమని చెప్పా రు. హాస్పిటల్‌లో అన్నిరకాల స్పెషలైజేషన్ డాక్టర్లు అందుబా టులో ఉన్నారన్నారు. ఏడాదికి రెండుసార్లు పేద ప్రజల కోసం ఉచితంగా ప్రత్యేక మెడికల్ క్యాంపులను నిర్వహిస్తు న్నామన్నారు. ఎస్ఎన్ఆర్ హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐపీ బ్లాక్‌లో 24 గంటల పాటు వైద్యులు అందుబా టులో ఉంటున్నారని, ఏలాంటి అత్యవసర పరిస్థితి చికిత్స అందించి మెరుగు పరచడంలో ఎస్ఎన్ఆర్ హాస్పిటల్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. అమీన్‌పూర్, బీరంగూడతో పాటు చుట్టుపక్కల అన్ని ప్రాంతాల వారికి ఎస్ఎన్ఆర్ అందరికీ సుపరిచితమే.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం : నవీన్‌రెడ్డి

వర్షాకాలం నేపథ్యంలో ప్రజలంతా అప్రమ త్తంగా ఉండాలని ఎస్ఎన్ఆర్ హాస్పిటల్ ఎండీ ఎస్.నవీన్ రెడ్డి తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నుంచి ప్రమాదం పొంచి ఉంటుందని, ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకొని వ్యాధుల బారిన పడకుండా జా గ్రత్తలు వహించాలన్నారు. అదేవిధంగా మురుగునీటి నిల్వలు లేకుండా చేసి ప రిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. వర్షాకాలంలో నీరు ఎక్కువ నిల్వ ఉండడంతో దోమలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని వెల్లడించారు.

మానవ శరీరం యంత్రం లాంటిది


- **డాక్టర్ అజయ్ శారద**

నవతెలంగాణ-జహీరాబాద్




మానవ శరీరం యంత్రం లాంటిది.. దానిని ఎవరైతే సరియైన విధంగా వినియోగంలోకి తీసుకుంటారో వారు జీవితంలో రాణించ గలుగుతారని గజానన్ వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ అజయ్ శారద అన్నారు. డాక్టర్స్ డే సంద ర్భంగా నవ తెలంగాణకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ..


నేడు రోగాలు పెరగడానికి కారణం శారీరక శ్రమ లేకపోవడం.. ఆహార నియమాల్లో వస్తున్న మార్పులే ప్రధాన కారణమన్నారు. ఒక యంత్రాన్ని కొనుగోలు చేసినప్పుడు ఆ యంత్రం సక్రమంగా పని చేయాలంటే దాన్ని ప్రతీరెండు నెలలకు ఒకసారి సర్వీసింగ్ చేయించుకుంటాం. అదే మాదిరిగా మానవ శరీరం కూడా యంత్రం లాంటిదే.. దాన్ని అవయవాలన్నటికీ సరైన విధంగా పని కల్పించడంతోపాటు రెస్ట్ కూడా ఇయాల్సి ఉంటుందన్నారు. తమ శరీరానికి ఎన్ని పోషక విలువలు కూడిన ఆహారం అవసరం ఉందో అంతే భుజించి దాన్ని పూర్తిస్థాయిలో జీర్ణించుకునే విధంగా కృషి చేయాలన్నారు. తమ సహచర వైద్యులకు మిత్రులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.











సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- డాక్టర్ అంజుమ్ రేష్మ

నవతెలంగాణ-కొండాపూర్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొండాపూర్ పీహెచ్‌సి వైద్యాధికారిణి అంజుమ్ రేష్మ అన్నారు. డాక్టర్స్ డే సంద ర్భంగా నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆమె తెలిపిన జాగ్రతలు.. ఆమె మాటల్లోనే...

వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముంది. వాతావ రణ మార్పుల వల్ల వివిద రకాల వైరస్సు విజృంభిస్తాయి. వర్షాలు కురి యగానే కొత్తనీరు, పాత నీరు కలుస్తాయి. పరిసరాలు అపరిశుభ్రంగా మారడం వల్ల ఈగలు, దోమలు, ఇతర క్రిమికీటకాలు వ్యాప్తి చెందు తాయి. ముఖ్యంగా నీరు నిల్వ ఉండడం వల్ల దోమల లార్వా ద్వారా దోమ లు పునరుత్పత్తి జరుగుతుంది.దోమల వల్ల మెదడువ్యాపుతో పాటు డెంగ ్యూ జ్వరం వస్తుంది. డెంగ్యూ జ్వరం వచ్చేందుకు కారకమైన దోమల్ని నివారించడానికి చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా పట్టణాలు,గ్రామాల్లో పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చెత్తచెదారం నిల్వ ఉండకుండా శుభ్రం చేసుకోవాలి.

మురుగునీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెందుతాయి. మురికికాల్వల్ని ఎప్పటికప్పుడు శుభ్ర పర్చుకోవాలి.నీటి తొట్లు, కొబ్బరిబొండాలు,ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వాలి గుడ్లు పెడతాయి.వాటికి అవకాశం ఇవ్వకుండా తగిన జాగ్రత లు తీసుకోవాలి. దోమల నివారణ కోసం తరచూ మందుల్ని పిచికారి చేసుకోవాలి. తాగేనీరు కూడా కలుషితం అవుతుంది. అందుకే వేడి చేసుకుని తాగడం మంచింది. ఆహార పదార్థాలపై మూతలు ఉండేలా చూడాలి. వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలి. కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలను శుభ్రంగా కడుక్కొని వండుకోవాలి. ఇంట్లో తీసు కునే ఆహారమే కాకుండా బయట తినే ఆహార పదార్థాల విషయం లోనూ జాగ్రతలు పాటించాలి. హెరీటళ్లు,ఇతర వీధి వ్యాపారాల వల్ల పానీపూరి, మిర్చి ఇతర తినుబండాలను తీసుకోకుండా ఉంటే మంచింది. వర్షాకా లంలో ఆహార పదార్థాల తయారీలో శుభ్రమైన రక్షిత మంచినీటిని విని యోగించే అవకాశాలుండవు. కలుషితమైన ఆహార పదార్థాలు తీసు కోవడం వల్ల జీర్ణకోశపరమైన వ్యాధులు వస్తాయి.డయేరియా, వాంతులు ప్రబలుతాయి. అనారోగ్య సమస్య తలెత్తిన వెంటనే వైద్యుల్ని సంప్ర దించాలి. వైద్యులు సూచనల మేరకు తగిన జాగ్రతలు తీసుకోవడం పాటు మందులు వాడాలి. ముఖ్యంగా డెంగ్యూ విషయంలో దోమల నివారణ కోసం తగిన జాగ్రతలు తీసుకునే విషయంలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామూహికంగా జాగ్రతలు పాటించాలి. డెంగ్యూ జ్వరం వస్తే లక్షణాలు కనిపించడానికి నాలుగైదు రోజులు పడుతుంది. అశ్రద్ద చేయ డం మంచిదికాదు. వెంటనే వైద్యుల్ని సంప్రదించి వైద్యం పొందాలి. లేదంటే ప్లేట్లేట్స్ పడిపోయి ప్రాణాప్రాయ పరిస్థితి ఏర్పడే అవకాశాలున్నాయి. చిన్న పిల్లలు,వృద్ధులు,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారి విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. డెంగ్యూ దోమ కాటుకు గురవ్వడం జరిగితే శరీరంలో ఇతర అవయవాళ్లపై ప్రభావం పడుతుందన్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త ఉండాలని సూచనలు చేశారు.

సేవా దృక్పథంతో కూడింది వైద్య వృత్తి

- నీలిమ హాస్పిటల్ డాక్టర్ మహమ్మద్ నవాజ్ అలీ

నవతెలంగాణ-జహీరాబాద్



వైద్య వృత్తి సేవా దృక్పథంతో కూడిందని నీలిమ హాస్పిటల్ డాక్టర్ నవాజ్ అలీ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ..

తన మిత్రులు ఇంజినీర్లుగా, సాఫ్టేర్, హార్డ్వేర్ ఇంజనీర్ లాంటి వివిధ రంగాల్లో స్థిరపడి ఆర్థికంగా తనకంటే మంచిగా ఉన్నారన్నారు. కానీ తాను సేవా దృక్పథంతో ఎంచుకున్న వృత్తి వైద్య వృత్తి ఈ వృత్తిలో ప్రజలకు సేవ చేయడమే తనకు ఆనందాన్ని ఇస్తున్న దన్నారు. రోగులకు మంచి వైద్యం అందించిన తర్వాత.. ఆ రోగి బంధువులు ఇస్తున్న ఆశీర్వాదాలు చూస్తుంటే చాలా సంతోషం అనిపిస్తు న్నదన్నారు. జహీరాబాద్ లాంటి మారుమూల ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి వైద్యశాలను ఏర్పాటు చేసి అతి తక్కువ ఫీజులతో సేవలు అందించడం గర్వంగా ఉన్నదన్నారు. అనంతరం తన మిత్రులకు సిబ్బందికి రోగులకు శ్రేయోభిలాషులకు అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం


డాక్టర్ రాజ్ కుమార్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ప్రాంతంలో ప్రజల కు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యమని డాక్టర్ రాజ్ కుమార్ అన్నా రు. డాక్టర్స్ డే సంద ర్భంగా ఆయన నవతెలం గాణతో మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణంలోని ఓ వ్యాపార కుటుంబంలో జన్మించిన రాజ్ కుమార్.. చిన్నప్పటి నుంచే కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకు న్నారు. 2004లో ఎంబీబీఎస్ పూర్తిచేస ుకుని జహీరాబాద్ మండలంలోని మొగు డంపల్లి పీహెచ్సీలో 10 ఏండ్లు సేవలు అందించారు. పీహెచ్సీ నిర్వాహణలో తనకంటూ ముద్ర వేసుకొని స్థానిక ప్రజల మన్ననలతో పాటు నాటి మంత్రి గీతారెడ్డి, కలెక్టర్ల చేతుల మీదుగా అవార్డులు సైతం అందుకున్నారు. తర్వాత గాంధీ మెడికల్ కళాశాలలో ఎండి చేసేందుకు సీటు లభిం చడంతో ఎండి జనరల్ మెడిసిన్ పూర్తి చేశారు. 2021లో సంగారెడ్డి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అసిస్టె ంట్ ప్రొఫెసర్‌గా నియమితుల య్యారు. మనిషికి ఏ రంగంలోనైతే ఆసక్తి ఉందో ఆ రంగంలో మనసుపెట్టి కష్టపడితే అనుకున్నది సాధించవచ్చని ఈ సందర్భంగా ఆయన చెబుతుంటారు. సేవా దృక్పథం తోనే వైద్యవృత్తిని ఎంచుకున్నట్టు చెప్పారు. తమ తోటి సహచరులకు రోగులకు ప్రజలకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.



ఈ జాగ్రత్తలు పాటిస్తే

సీజనల్ వ్యాధులు దరి చేరవు

ఇటీవల కాలంలో వర్షాలు భారీగా కురిశాయి. దీనివల్ల మురికి నీరు చేరి.. దోమలు ఎక్కువైపోయాయి. పైగా వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు అధికమవుతున్నాయి. ఇంతకీ సీజనల్ వ్యాధులంటే ఏమిటి? రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? వస్తే ఏమి చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

వాతావరణం

ఉన్నట్టుండి మారడంతో సీజనల్ వ్యాధులు కూడా అంతే వేగంగా వ్యాపిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇప్పటికే చాలా ప్రాంతాల్లో చాలా మంది సీజనల్ జ్వరాలతో మంచం ఎక్కారు.

ఇదిలా ఉంటే.. ఇంతకీ సీజనల్ వ్యాధులు అంటే ఏంటి? ఎలా వస్తాయి అనేది తెలుసుకుందాం.

టైఫాయిడ్ లేదా కలుషిత ఆహారం వల్ల వికారం, వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి లక్షణాలు కనిపించినట్లయితే నిర్లక్ష్యం చేయకుండా.. వెంటనే డాక్టర్లను సంప్రదించడం ఉత్తమం. అనంతరం వైద్యుల సూచనల మేరకు కామెర్లు మలేరియా, డెంగ్యూ జ్వరం, స్క్రబ్ టైఫస్, లెప్టోస్పిరోసిస్, హెపటైటిస్ పరీక్షలు చేయించుకోవాలి.

8 లో..



నీట్ పరీక్షల అవకతవకలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి తో విచారణ జరిపించాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జే మల్లికార్జున్
సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పటాన్ చెరు లో ర్యాలి, నిరసన



నవ తెలంగాణ - పటాన్ చెరు

నీట్ పరీక్షల అవకతకులపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జే మల్లికార్జున్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీ పరీక్షల పై విచారణ జరిపించాలంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ర్యాలీ, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ 2024 సంవత్సరంలో మే 5న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌ఏటి ఆధ్వర్యంలో 4750 కేంద్రాలలో 24 లక్షల మంది వైద్య విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారన్నారు. మే నాలుగో తారీఖున బీహార్ రాష్ట్రంలో పాట్నా లో విద్యార్థి ఒకరికి 30 లక్షలు నుండి 45 లక్షలు తీసుకొని పేపర్ లీక్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. ఈ విషయంలో 13 మందిని పోలీసులు అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు.అంతేకాకుండా గుజరాత్ రాష్ట్రంలో ఫారిన్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ అధినేత పురుషోత్తం రాయి మరియు తుషార్ బట్టలే ఉపాధ్యాయ సహకారంతో అక్కడ కూడా పేపరు లీకేజ్ అయినట్లు ఇక్కడ పది లక్షలు తీసుకున్నట్టు వార్తలు వచ్చాయి అసలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మీద కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, వాస్తవంగా నీట్ ఎగ్జామ్ అయిపోయిన తర్వాత పది రోజులకు కీ విడుదల చేస్తారని, కానీ నెల రోజుల దాకా కి విడుదల చేయలేదన్నారు. విద్యార్థులకు అభ్యంతరాలు చెప్పడం కోసం అవకాశం లేకుండా చేశారని ఆరోపించారు. నీట్ ఫలితాలు పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ఒకేసారి రావడంతో అనుమానాలకు దారి తీస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాల నుండి ఫస్ట్ ర్యాంకు ఇద్దరు ముగ్గురికి మాత్రమే వచ్చేదని ఈ సంవత్సరము 69 మంది విద్యార్థులకు 720 మార్కులు ఎలా వచ్చాయని, ఒకే సెంటర్లో ఏడుగురు విద్యార్థులకు రావడం చర్చనీయాంశం గా మారిందన్నారు. 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టు న్యాయమూర్తి తోవిచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె రాజయ్య,సీపీఎం నాయకులు బి నాగేశ్వరరావు, పి పాండురంగా రెడ్డి, అర్జున్, శాంత కుమార్,పెంటయ్య,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

అందరికి అందుబాటులో యశస్వి హాస్పిటల్

ప్రజ్ఞాపూర్ పార్థివేశ్వర ఆలయం దారిలో
డాక్టర్ సాయినాథ్ రెడ్డి
నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



సామాన్య ప్రజలకు యశస్వి హాస్పిటల్ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ సాయినాథ్ రెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. హాస్పిటల్ లో సామాన్య ప్రజలకు తక్కువ ధరలోనే అన్ని వైద్య సదుపాయాలు కల్పిస్తున్నాం. పేద బడుగు బలహీన వర్గాల కోసం హాస్పిటల్ నిర్మించామన్నారు. సామాజిక సేవలో తమ హాస్పిటల్ ఎన్నో రకాల సేవలు అందిస్తున్నామన్నారు. పేదవారికి చాలా తక్కువ రుషులతో వైద్యం చేసి చేదోడువాదోడుగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. మా హాస్పిటల్ లో మోకాళ్ళ నొప్పులకు, కీళ్ల నొప్పులకు, నడుము నొప్పికి చికిత్స చేస్తామన్నారు.ఎముకలు విరిగిన శాస్త్ర చికిత్స కట్లు కడతామన్నారు. మోకాళ్ళ చిప్ప మార్పిడి,తుంటి మార్పిడికి ఆపరేషన్ ద్వారా చికిత్స చేస్తామన్నారు. మా హాస్పిటల్లో డిజిటల్ ఎక్స్రే అన్ని రక్త పరీక్షలు సదుపాయం ఉందన్నారు. ఏ సమస్య ఉన్న 9154212121కు సంప్రదించాలన్నారు

ఈ జాగ్రత్తలు పాటిస్తే

దగ్గు ,జలుబు ,గొంతు నొప్పి ,జ్వరం, కడుపునొప్పి, వాంతులు విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు, తిన్న ఆహారం జీర్ణంకాక పోవడం వంటివి సీజనల్ వ్యాధులుగా చెప్పుకోవచ్చు. అంతేకాకుండా వర్షాకాలంలో వచ్చే మరి కొన్ని వ్యాధులు ఇన్ఫ్లుఎంజా, మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్- ఏ. ఈ వ్యాధులు ప్రధానంగా వెలుగు చూస్తుంటాయి. ఈ వ్యాధులు బారిన అన్నీ వయసుల వారు పడుతుంటారు. కానీ చిన్న పిల్లలు, వృద్ధుల్లో ఈ వ్యాధుల వలన ఎక్కువ హానీ ఉంటుందని మణిపాల్ ఆసుపత్రి వైద్యులు డా. సీహెచ్. మనోజ్ కుమార్ తెలిపారు.

ఈ వ్యాధులు సోకడానికి ప్రధానంగా కలుషిత ఆహరం, మురికి నీరు. ఎక్కువ కాలం ఒకే ప్రాంతంలో నిలిచి ఉన్న మురుకి నీరు.. వాటి పై వాలే దోమలు ఈ వ్యాధులకు ప్రధాన కారణం అవుతున్నాయి. అంతేకాకుండా ఈ సమయాల్లో చాలా మంది దగ్గుతూ కనిపిస్తారు. ఇలా ఒకరి నుంచి మరోకరికి దగ్గు వ్యాప్తి చెందే అవకాశం ఉంది.

ముఖ్యంగా దోమల వల్ల వ్యాపించే మలేరియా , డెంగ్యూ వంటి వ్యాధులు కొన్నిసార్లు మరింత ప్రమాదకరమైనవిగా మారుతాయి. అందుకే వాటిని ముందుగా గుర్తించి అశ్రద్ధ చేయకుండా.. చికిత్స చేయించుకోవాలి. ఇలాంటి సమయాల్లోనే 'స్క్రబ్ టైఫస్' అనే ప్రాణాంతక జ్వరం కూడా దేశ వ్యాప్తంగా వ్యాపిస్తోంది. ఈ జ్వరం కూడా డెంగ్యూ జ్వరాన్ని పోలి ఉంటుంది. కానీ దీని తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. కరోనా మహమ్మారి రాకతో సాధారణ జలుబుకు, కరోనాకు మధ్య తేడా గుర్తించడం చాలా కష్టంగా మారిందని వైద్యులు చెప్తున్నారు. అందుకే జలుబు విషయంలో అజాగ్రత్తగా వ్యవహరించడం తగదని అంటున్నారు.


వాతావరణం ఉన్నట్టుండి మారడంతో సీజనల్ వ్యాధులు కూడా అంతే వేగంగా వ్యాపిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇప్పటికే చాలా ప్రాంతాల్లో చాలా మంది సీజనల్ జ్వరాలతో మంచం ఎక్కారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఫీవర్ సర్వే చేయించాలని భావిస్తుంది. దీనిపై మంత్రి హరీష్ రావు కూడా స్పందించారు. ఇదిలా ఉంటే.. ఇంతకీ సీజనల్ వ్యాధులు అంటే ఏంటి? ఎలా వస్తాయి అనేది తెలుసుకుందాం.

దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు, తిన్న ఆహారం జీర్ణంకాక పోవడం వంటివి సీజనల్ వ్యాధులుగా చెప్పుకోవచ్చు. అంతేకాకుండా వర్షాకాలంలో వచ్చే మరి కొన్ని వ్యాధులు ఇన్ఫ్లుఎంజా, మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్-ఏ. ఈ వ్యాధులు ప్రధానంగా వెలుగు చూస్తుంటాయి. ఈ వ్యాధులు బారిన అన్నీ వయసుల వారు పడుతుంటారు. కానీ చిన్న పిల్లలు, వృద్ధుల్లో ఈ వ్యాధుల వలన ఎక్కువ హానీ ఉంటుందని మణిపాల్ ఆసుపత్రి వైద్యులు డా. సీహెచ్. మనోజ్ కుమార్ తెలిపారు.

ముఖ్యంగా దోమల వల్ల వ్యాపించే మలేరియా , డెంగ్యూ వంటి వ్యాధులు కొన్నిసార్లు మరింత ప్రమాదకరమైనవిగా మారుతాయి. అందుకే వాటిని ముందుగా గుర్తించి అశ్రద్ధ చేయకుండా.. చికిత్స చేయించుకోవాలి. ఇలాంటి సమయాల్లోనే 'స్క్రబ్ టైఫస్' అనే ప్రాణాంతక జ్వరం కూడా దేశ వ్యాప్తంగా వ్యాపిస్తోంది. ఈ జ్వరం కూడా డెంగ్యూ జ్వరాన్ని పోలి ఉంటుంది. కానీ దీని తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. కరోనా మహమ్మారి రాకతో సాధారణ జలుబుకు, కరోనాకు మధ్య తేడా గుర్తించడం చాలా కష్టంగా మారిందని వైద్యులు చెప్తున్నారు. అందుకే జలుబు విషయంలో అజాగ్రత్తగా వ్యవహరించడం తగదని అంటున్నారు.


















నవతెలంగాణ

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత తప్పనిసరి

- డాక్టర్ అశోక్ ముత్కని, ఎంబీబీఎస్ ఎం.డి (నిలోఫర్)



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదని.. ప్రజలు తప్పని సరిగా అప్రమ త్తంగా ఉండాలని చిన్నపిల్లల వైద్య నిపుణులు, ఎంబీబీ ఎస్, ఎం.డి డాక్టర్ అశోక్ ముత్కని అన్నారు. డాక్టర్స్ డే సందర్భ ంగా నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచ నాలు, శ్వాసకోశ సమస్యలు, తిన్న ఆహారం జీర్ణంకాక పోవడం వంటివి సీజనల్ వ్యాధులుగా చెప్పుకోవచ్చు. అంతేకాకుండా వర్షాకాలంలో వచ్చే మరి కొన్ని వ్యాధులు ఇన్ఫ్లుఎంజా, మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్- ఏ. ఈ వ్యాధులు ప్రధానంగా వెలుగు చూస్తుంటాయి. ఈ వ్యాధుల బారిన అన్నీ వయసుల వారు పడుతుంటారు. కానీ చిన్న పిల్లలు, వృద్ధుల్లో ఈ వ్యాధుల వలన ఎక్కువ హానీ ఉంటుంది. కాబట్టి అందరూ తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి

ఈ వ్యాధులు సోకడానికి ప్రధానంగా కలుషిత ఆహరం, మురికి నీరు కారణాలు. ఎక్కవ కాలం ఒకే ప్రాంతంలో నిలిచి ఉన్న మురుకి నీరు.. వాటి పై వాలే దోమలు ఈ వ్యాధులకు ప్రధాన కారణం అవుతున్నాయి. అంతేకాకుండా ఈ సమయాల్లో చాలా మంది దగ్గుతూ కనిపిస్తారు. ఇలా ఒకరి నుంచి మరోకరికి దగ్గు ద్వారా వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ముఖ్యంగా దోమల వల్ల వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు కొన్నిసార్లు మరింత ప్రమాదకరమైనవిగా మారుతాయి. అందుకే వాటిని ముందుగా గుర్తించి అశ్రద్ధ చేయకుండా.. చికిత్స చేయించు కోవాలి.

వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు..

చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల అతిసార వ్యాధిని, ఇతర సీజనల్ వ్యాధులను కూడా దూరం చేసుకోవచ్చు. తీసుకునే ఆహారం, తాగే నీటి విషయంలో జాగ్రత్త వహించాలి. కలుషిత ఆహారం, నీటిని దూరంగా ఉంచడం వల్ల డయేరియా, టైఫాయిడ్ జ్వరం నుంచి రక్షణ పొంద వచ్చు. డెంగ్యూ, మలేరియాల జ్వరాలు సోకకుండా ఉండాలంటే దోమలు కుట్ట కుండా దోమతెరలు, రిపెల్లెంట్లు ఉపయోగించాలి. మనం నివసిస్తున్న ప్రాంతా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చుట్టుపక్కలా ఎక్కడా మురుగు నీరు నిలిచి పోకుండా చూసుకోవాలి. వీలైనంత వరకు తాజా ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కాచి చల్లార్చిన నీటిని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చు. పానీ పూరీ, పండ్ల రసాలు, ఇతర జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. మాస్క్ ధరించ డం వల్ల జలుబు, ఫ్లూ వంటి శ్వాసకోశ వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు.

వర్షాకాలంలో చెవి, ముక్కు, గొంతు సమస్యలే అధికం

- అప్రమత్తంగా ఉండాలి.. జాగ్రత్తలు తీసుకోవాలి
- డాక్టర్ పి.సురేష్ కుమార్



నవతెలంగాణ-సంగారెడ్డి

వర్షాకాలంలో చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన సమస్యలు ఎక్కు వగా వచ్చే అవకాశం ఉన్నదని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్. పి.సురేష్ కుమార్ ఎంబీబీ ఎస్, ఈఎన్‌టి వైద్య నిపుణులు, హెడ్ అండ్ నెక్ సర్జన్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణ తో ప్రత్యేకంగా మాట్లాడుతూ..

వర్షాకాలంలో వాతావరణం తేమగా ఉండడంతోపాటు తక్షణ వాతావరణ మార్పులు.. నీటి కాలుష్యం వలన సమస్యలు ఎదురవుతుంటాయి. కలుషిత నీటిని తాగడంతో గొంతుకు సంబంధించిన వ్యాధులు వస్తాయి. వర్షాల ప్రభావంతో కీటకాలు ఎక్కువగా వ్యాప్తి చెందుతూ అనారోగ్యాల పాలవుతుంటారు. వర్షం నీరు చెవిలోకి చేరడం వలన (ఒటోమైకోసిస్) చెవుల్లో ఫంగల్ ఇన్ఫెక్షన్స్ సోకే ప్రమాదం ఉంటుందని, ఫంగస్ చెవిలో పెరిగి అదే పెద్దదైతే చెవికి రంధ్రాలు పడే ప్రమాదం కూడా ఉంటుందన్నారు. కాబట్టి ముందుగానే చెవిలోకి నీరు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫోటో మైక్రోసిస్ వ్యాధి చెవిలో సంక్రమిస్తే అంత తొందరగా తగ్గదన్నారు. చెవుల్లోకి కీటకాలు ప్రవేశించడం వలన తీవ్రమైన చెవి నొప్పి వస్తుందన్నారు. చెవి నిర్మాణం పువ్వుని పోలినట్టు ఉండడం వలన చెవిలోకి కీటకాలు ప్రవేశించే అవకాశం ఎక్కువగా ఉంటుందనిన్నారు. ఒకసారి చెవిలోకి వెళ్ళినప్పుడు బయటకు వచ్చేందుకు ప్రయత్నించే క్రమంలో చెవికి గాయం చేస్తుందని, అలాంటప్పుడు కర్ణభేరి కూడా గాయం అయ్యే ప్రమాదం ఉంటుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చెవిలో నీరు పోసుకుని కాసేపు తలవాల్చితే నీటిలో పురుగు చనిపోతుందని తదనంతరం దగ్గరలోని ఆసుపత్రిలోకి వెళ్లి దాన్ని చెవిలో నుండి బయటకు తీసేయవచ్చన్నారు. చెవులలో కీటకాలు చేరినప్పుడు నూనె లాంటివి వేయకూడదన్నారు. వర్షాకాలంలో వాతావరణంలో ఉండే తేమ వలన ఎక్కువగా జలుబు, నోస్ ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశం ఉంటుందని, ప్రజలు మాస్క్ ధరించి దీని బారి నుండి తప్పించుకోవచ్చన్నారు. దాంతో పాటు వేడి నీళ్లతో ఆవిరి పట్టడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుందన్నారు. ఇక గొంతు నొప్పి రాకుండా ఉండేందుకు కొన్ని ఆహారపు అలవాట్లను మార్చుకోవడంతో పాటు అయిల్ ఫుడ్ ని దూరం పెట్టాలని సూచించారు. ఆహారం తిన్న వెంటనే నోటిని శుభ్రంగా కడుక్కోవాలని, ఉప్పు నీటిని వాడితే మంచి ఫలితం ఉంటుందన్నారు. కొన్ని చిన్నపాటి జాగ్రత్తలతో వర్షాకాలంలో వచ్చే వ్యాధుల భారీ నుండి తప్పించుకోవచ్చు అని సూచించారు.

పురుడు పోసేది.. వైద్యుడే.. పునర్జన్మనిచ్చేది



నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

నవతెలంగాణ-జోగిపేట

జన్మను ప్రసాదించేది అమ్మ. ప్రాణప్రాయంలో ఉన్నవారికి పునర్జన్మనిచ్చే వాడు వైద్యుడు. సృష్టికి ప్రతి సృష్టి చేసే వారుగా వైద్యులను పేర్కొంటారు. ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా మనం వెళ్లాల్సింది వైద్యుల దగ్గరకే. ప్రాణాపాయంలో ఉన్న వారి బాధను, కుటు ంబ సభ్యుల ఆవేదనను తమ భుజస్కందాలపై మోస్తూ.. పునర్జన్మను ప్రసాదించేవారు వైద్యులు. ఆపరే షన్ విజయవంతం అయితే వైద్యుల కళ్ళలో కనిపించే ఆనందమే వారికి కొండంత బలం. ప్రాణ ాలను కాపాడిన వైద్యులు దైవ సమానులు అంటారు. ఇంతటి ప్రాముఖ్యత గల వైద్యుల గొప్పతనాన్ని గుర్తు చేసుకునేందుకు ప్రతి ఏటా జూలై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.

వైద్య వృత్తికి గర్వకారణంగా నిలిచిన రాయ్ 1882లో బీహార్ రాష్ట్రంలోని పాట్నా జిల్లా బాకీం పూర్లో జన్మించారు. ప్రాథమిక విద్యను స్థానికంగానే పూర్తి చేసి, ఇంగ్లాండులో ఉన్నత విద్యను అభ్యసిం చారు. 1911లో ఇండియాకు తిరిగి వచ్చి కోల్‌కత్తా మెడికల్ కళాశాలలో అధ్యాపకునిగా కొంతకాలం పనిచే శారు. తర్వాత కాలంలో జాదవ్‌పూర్ టిబి ఆసుపత్రి, ఆర్. జి. కార్ మెడికల్ కళాశాల, కమల నెహ్రూ ఆసుపత్రి, చిత్తరం జన్ క్యాన్సర్ ఆస్పత్రి ని నెలకొల్పారు. ఒకవైపు వైద్యు డిగా సేవలు అందిస్తూనే..1925 సంవత్సరంలో రాజకీయలోకి అడుగుపెట్టారు. ఈ రంగంలోనూ అంచెలంచెలుగా ఎదుగుతూ 1948లో పశ్చిమబెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని అధిష్టించారు. సీఎంగా పనిచేసిన సమయంలోనూ తీరిక దొరికినప్పుడు పేదలకు స్వయంగా వైద్య సేవలను అందించేవారు. తన ఆస్తిపాస్తుల తో పాట్నాలో ఒక ట్రస్టును ఏర్పాటు చేసి సామాజిక సేవకు అంకితం అయ్యారు. ప్రముఖ వైద్యుడిగా, గొప్ప సంఘసంస్కర్తగా, విద్యావేత్తగా, అధ్యాపకుడిగా, నిరుపే దల పెన్నిధిగా, ప్రజా ప్రతినిధిగా సమాజానికి ఎనలేని సేవలను అందించిన వైద్యుడిగా బిధాన్ చంద్ర రాయ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన జన్మదినం సందర్భంగా ఏటా జూలై 1న డాక్టర్స్ డే నిర్వహిస్తున్నారు.

భారతరత్న పురస్కారంతో సత్కారం..

బీసీ రాయ్ పలు రంగాల్లో చేసిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన్ను 1961లో ఫిబ్ర వరి 4న భారతరత్న పురస్కారంతో సత్కరించింది. వైద్య రంగంలో ఆయన అందించిన సేవలకు గుర్తుగా ఆయ న జన్మదినాన్ని డాక్టర్స్ డే నిర్వహించాలని నిర్ణయిం చారు. 1962 సంవత్సరం నుంచి డాక్టర్స్ డే నిర్వహి స్తున్నారు. వైద్య రంగంలో విశేష సేవలందించిన వారికి 1976 నుంచి బి.సి.రాయ్ పేరిట అవార్డులను ప్రధానం చేస్తున్నారు.

వైద్యవృత్తి పవిత్రమైంది..

వైద్య వృత్తి అత్యంత పవిత్రమైంది. వృత్తిపట్ల నిబద్ధత, త్యాగనిరతి, సేవా తత్పరత ఉంటేనే వైద్యులకు మంచి గుర్తింపు సమాజంలో లభిస్తుంది. లాభాపేక్షతో కాకుండా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడ డానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చే వైద్యులు ప్రజల గుండె ల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. సహనం, ఓర్పు, దయాగుణం, సేవా లక్షణం ఉంటేనే ఈ వృత్తిలో రాణిం చగలుగుతారు. కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా పని చేసే వైద్యులకు సమాజంలో తగిన గౌరవం ఉండదన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

ఉత్తమ వైద్యుడు ఏఐఆర్ అనే మూడు ధర్మాలను తప్పనిసరిగా పాటించాలి..

1. ఏ అంటే అవైలబిలిటీ(అన్ని వేళలా రోగులకు అందుబాటులో ఉండాలి)
2. ఐ అంటే ఇంట్రెస్ట్(వృత్తిపై అభిరుచి, నమ్మకం కలిగి ఉండాలి)
3. ఆర్ అంటే రెగ్యులారిటీ(విధులను క్రమపద్ధతి తో నిర్వహించాలి).


వైద్యుడి సేవా చాలా గొప్పది



వైద్యుడు సేవా చాలా గొప్పది. అనారోగ్యంతో ఉన్న రోగికి వైద్యులు చేసే సేవ సమాజంలో గొప్పది. ఆరోగ్య పరిరక్షణకు కారకుడు, బాధ్యులు వైద్యులు కావాలి.

- డాక్టర్ శంకర్ బాబు, ప్రభుత్వ ఆసుపత్రి జోగిపేట

పేద ప్రజల ఆరోగ్యమే ముఖ్యం



పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడ డమే ధ్యేయంగా జోగిపేట పట్టణ ప్రజలకు వైద్య సేవలను అందిస్తు న్నాం. భగవంతుడు మనిషిని సృష్టిస్తే.. మనిషిని కాపా డేందుకే వైద్యులు సేవలు అందిస్తుం. డాక్టర్లు ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-డాక్టర్ అనంత్‌రెడ్డి, జోగిపేట

పేద ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

- **డాక్టర్ సీతారామరాజు**

నవతెలంగాణ-జహీరాబాద్

'నేను నిరుపేద కుటుంబం నుంచి వచ్చాను. కష్టపడి చదువుకొని తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంబిబిఎస్, ఎండి డాక్టర్‌గా ఎంతోమందికి ఉత్తమ వైద్యం అందిస్తున్నా' అని డాక్టర్ సీతారామరాజు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలోఆయన మాట్లాడుతూ.. ఓపక్క ప్రభుత్వ రంగంలో సేవలందిస్తూనే.. మిగతా సమయంలో కూడా అతి తక్కువ ఫీజుతో నిరుపేద ప్రజలకు వైద్యం అందిస్తున్నట్టు చెప్పారు. నేడు వైద్యరంగం ఎంతో ఖర్చుతో కూడుకున్నదిగా మారింది. గ్రామీణ స్థాయి నిరుపేదలు ఒక ఎండి డాక్టర్ వద్దకు వెళ్లి చికిత్సలు చేయించుకోవాలంటే డాక్టర్ ఫీజే.. కనీసం రూ.500 పైన చెల్లించాల్సి ఉంటుంది. అందువల్ల కార్పొరేట్ వైద్యం కాకుండా తమసొంత ప్రాంతమైన జహీరాబాద్‌లో ఇక్కడి ప్రజలకు సేవ అందించాలన్న లక్ష్యంతోనే తాను దిగ్విజయంగా ప్రజలకు వైద్యం అందిస్తున్నట్టు గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రభుత్వం నుంచి అవార్డులు సైతం పొందినట్టు చెప్పారు. ఇది ప్రజలందరి సహకారంతోనే సాధించగలి గినానని హర్షం వ్యక్తం



చేస్తు న్నారు. ప్రతీ ఒక్కరు తమ పుట్టిన ప్రాంతానికి సేవ చేయా లన్నారు. తమ వద్దకు వచ్చిన రోగులకు మంచి వైద్యం అందించగా.. వారు ఆశీర్వ దించి వెళ్లడమే తనకు అత్యంత గౌరవంగా ఉన్నదన్నా రు. తాను ఎం.డి జనరల్ మెడిసిన్ చదువు పూర్తి చేసిన అనం తరం ఎన్నో కార్పొరేట్ వైద్యశాలల నుంచి.. ఆఫర్లు వచ్చి నప్పటికీ వాటన్నింటిని తిరస్కరించి తన మాతృ భూమికి సేవా అందించాలన్న లక్ష్యంగా ఇక్కడి ప్రజల కు వైద్యాన్ని అందిస్తున్నట్టు చెప్పారు.

వైద్యరంగంలో గజ్వేల్ కొత్త పుంతలు



నవతెలంగాణ -గజ్వేల్

వైద్య రంగంలో గజ్వేల్ నియోజకవర్గం గత పది సంవత్సరాలుగా కొత్త పుంతల వైపు అడుగులు వేసింది. 2014 ముందు వంద పడకల ఆసుపత్రి ఉన్నప్పటికీ మౌలిక సదుపాయాలు, గర్భిణీ స్త్రీలకు ఐ రిస్క్ కేంద్రాలు లేకపోయాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం తో గజ్వేల్ ప్రాంతంలో వైద్యరంగం మెరుగుపడిందని చెప్పాలి. ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కేసీఆర్ మూడుసార్లు గెలిచి రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి కొంతవరకు అభివృద్ధి చేశారు. దాంతో అభివృద్ధి కొంతవరకు జరిగిందని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగానే గజ్వేల్ నియోజకవర్గంలో వైద్య రంగంలో కొత్త మార్పులు తెచ్చిన ఘనత గత ప్రభుత్వం అని చెప్పాలి. అయితే గజ్వేల్ ప్రాంతంలో వైద్యరంగం కోసం.రూ 20 కోట్లతో గజ్వేల్ జిల్లా ఆస్పత్రిని నిర్మించి సకల సౌకర్యాలు కల్పించారు. ఈ ఆస్పత్రికి గజ్వేల్ తాలుకనే కాకుండా పక్కకున్న దుబ్బాక, చేర్యాల, కొమరవెల్లి, మేడ్చల్ జిల్లా షామీర్పేట్, మెదక్ జిల్లా తూప్రాన్, మనోరాబాద్ ప్రాంతాల నుంచి గజ్వేల్‌కు వైద్యం కోసం వస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సకల సౌకర్యాలు ఉన్నాయి. కొంతవరకు వైద్యం మెరుగు పరచడానికి గత ప్రభుత్వం కృషి చేసింది. అంతేకాకుండా తెలంగాణ ప్రాంతంలో మాతా శిశు ప్రాంతీయ ఆసుపత్రిని గజ్వేల్ పట్టణంలో నిర్మించి అనేక సౌకర్యాలు గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు అందిస్తున్నారు. గతంలో గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలోనే ప్రత్యేక గదులను చిన్నపిల్లలకు గర్భిణీ స్త్రీలకు ఏర్పాటు చేసినప్పటికీ గత ప్రభుత్వం లో గజ్వేల్ లో మాతా శిశు కేంద్రాన్ని నిర్మిం చాలని ప్రతిపాదించి సుమారు రూ 30 కోట్లతో నిధుల ు కేటాయించి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించారు. ప్రస్తుతం గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు సేవలందిస్తుంది. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వరకు మాతా శిశు ప్రాంతీయ ఆసుపత్రి గజ్వేల్ లో ఏర్పాటు చేయడం వల్ల ఎంతో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా ప్రైవేట్ పరంగా కూడా అనేక ఆసుప త్రులు గజ్వేల్‌లో ఏర్పాటు చేసుకొని ఆధునిక వైద్యాన్ని అందిస్తున్నారు. కొన్ని లోటుపాట్లు ఉన్నప్పటికీ సంబం ధిత శాఖ అధికారులు పర్యవేక్షణ చేయకపోవడం వల్ల ప్రైవేట్ ఆస్పత్రిలో కొన్ని లోపాలు జరుగుతున్నప్పటికీ వైద్యం కొంతవరకు బాగా నే అందిస్తున్నట్లు చెప్పాలి. మాతా శిశు ఆసుపత్రి ఏర్పా టు చేయడం వల్ల హైదరా బాద్ ప్రాంతానికి వెళ్లడం చాలావరకు తగ్గిందని స్థానికులు అంటున్నారు. మాతా శిశు ఆసుపత్రి లేఖ ముందు చిన్న పెద్ద విషయాలకు హైదరాబాద్కు తీసుకు వెళ్లేవారు. ప్రస్తుతం చిన్నారులకు మెరుగైన వైద్యం అందిస్తున్న ఘనత గజ్వేల్ మాతా శిశు ఆసుపత్రికి ఉంది. అనుకూల స్థాయి ంలో వైద్యులు అందు బాటులో ఉండి సేవలం దిస్తున్నారు. వైద్య పరీక్షలకు సంబంధించి పరికరాలు అందు బాటులో ఉన్నాయి. గర్భిణీ స్త్రీలకు నిత్యం పరీక్ష లు నిర్వహిస్తున్నారు. దీంతో అనేక ప్రాంతాల నుండి గజ్వేల్ చిల్డ్రన్ ఆసుపత్రికి తరలివచ్చి చికిత్స పొందుతున్నారు

సీజనల్ వ్యాధులుకు- నివారణ చర్యలు



ముఖాముఖి జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ (డీఎంహెచ్ఓ) డాక్టర్ పుట్ల శ్రీనివాస్‌తో నవ తెలంగాణ ముఖాముఖి

నవ తెలంగాణ- సిద్దిపేట్ కలెక్టరేట్

నవ తెలంగాణ: సీజనల్ వ్యాధులు రానున్న కాలంలో విజృంభించేల ఉంది ఎలా అరికడతారు.?

డాక్టర్ పుట్ల శ్రీనివాస్‌లి: వర్షాకాలంలో వాతావరణంలో వచ్చే మార్పుల వలన వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత లోపించడం, నీరు కలుషితం కావడం వలన, నీటి నిల్వలు, మురికి కాలువలో నీరు ఉండడంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులు వేగంగా విస్తరించే అవకాశం ఉందని, కలుషిత నీటిని ప్రజలు త్రాగడం వలన డయేరియా, అతిసారం, అపరిశుభ్రమైన ఆహారం(పులిచిపోయిన)తినడం వల్ల వాంతులు, విరోచనాలు, గ్యాస్ట్రోఎంట్రైటిస్ వంటి వ్యాధులు విస్తృతంగా వస్తాయి అని, దీనికి తోడు కీటక జనత వ్యాధుల వల్ల ముఖ్యంగా దోమ కుట్టడం ద్వారా విష జ్వరాలు, మలేరియా, డెంగ్యూ , చికెన్ గున్యా, మెదడువాపు, ఫైలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు.

నవ తెలంగాణ : జిల్లాలో చేపడుతున్న నివారణ చర్యలు.?

డాక్టర్ పుట్ల శ్రీనివాస్:ప్రణాళికలతో ఎటువంటి వ్యాధులనైనా ఎదుర్కోవడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో డిస్టిక్ టాస్క్ ఫోర్స్ రెస్పాన్స్ టీమ్లను ,అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ టీంల ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలలో పిల్లలకు సీజనల్ వ్యాధుల నివారణ చర్యల పైన అవగాహన కల్పిస్తున్నట్లు ,జిల్లాలో ఉన్న అన్ని హాస్టల్లో గదులను వంటగదిని పరిశీలించి, కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది అన్నారు. ముందస్తు వ్యాధుల నివారణ చర్యలో భాగంగా సమస్యాత్మక గ్రామాలలో ఐఆర్ఎస్ దోమల నివారణ మందు పిచికారి నీ ఈనెల జూన్ మాసం నుంచి స్ప్రేయింగ్ ఆపరేషన్, ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రై డే జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వివిధ డిపార్ట్మెంట్ల (జిల్లా గ్రామ పంచాయతీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, ఐకేపీ జిల్లా గ్రామీణ నీటి సరఫరాల, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ , సాంఘిక సంక్షేమ శాఖ, మున్సిపల్ శాఖ, జిల్లా పౌర సరఫరాల శాఖ , విద్యాశాఖ అధికారులు) సమన్వయంతో, ప్రజల భాగ్యస్వామ్యం ఎంతో అవసరం ఉందని అన్నారు.

నవ తెలంగాణ: కీటక జనిత వ్యాధుల ద్వారా సంక్రమించే వ్యాధుల ఎలా అరికడతారు వివరాలు.?

డాక్టర్ పుట్ల శ్రీనివాస్: వైరల్ ఫీవర్ వాతావరణంలో మార్పులు వలన కొన్ని రకాల వైరస్లల కారణంగా వైరల్ ఫీవర్ సోకుతుంది. ఇంట్లో ఒకరికి వస్తే మిగతా వారికి కూడా ఈ ఫీవర్ బారిన పడే అవకాశం ఉంది. ఈ జ్వరంలో రోగికి 103 ఎఫ్ డీగ్రీల నుంచి 107ఎఫ్ డిగ్రీల ఫారం హీట్ వరకు జ్వరం ఉంటుంది అని గొంతు నొప్పి, జలుబు, ఆకలి మందగించడం, తలనొప్పి ఒంటి నొప్పుల వంటి లక్షణాలు కనిపిస్తాయి అని తెలిపారు.

నవ తెలంగాణ: మలేరియాను ఎలా అరికడతారు?

డాక్టర్ పుట్ల శ్రీనివాస్:మలేరియా జ్వరం, వ్యాధిగ్రస్తమైన ఆడ అనాఫ్లెస్ దోమ కాటు వలన వ్యాపిస్తుంది. ఇవి మంచి నీటి నిల్వలో పెరుగుతాయన్నారు.

లక్షణాలు... దోమ కుట్టిన 10 నుంచి 15 రోజుల లోపల చలి వణుకుతో కూడిన విపరీతమైన జ్వరం, తీవ్రమైన తలనొప్పి, రోజు విడిచి రోజు జ్వరము , తీవ్రమైన చెమటలు వచ్చి జ్వరం తగ్గిపోవడం, కొన్నిసార్లు వాంతులు వచ్చే అవకాశం ఉందన్నారు.

నిర్ధారణ... పై లక్షణాలు ఉన్నచో గ్రామంలోనీ ఆశ, ఆరోగ్య కార్యకర్త, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్తీ పల్లె దవాఖానలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక నిప్పులైన ల్యాబ్ టెక్నీషియన్ ద్వారా ఉచితంగా రక్త పరీక్ష చేసి నిర్ధారించిన తర్వాత మందులు పంపిణీ చేస్తారు అన్నారు

నవ తెలంగాణ: డెంగ్యూ జ్వరాన్ని రాకుండా ఎలా జాగ్రత్త పడతారు.?

డాక్టర్ పుట్ల శ్రీనివాస్:

డెంగ్యూ జ్వర వ్యాధిగ్రస్తమైన ఆడ ఏడీస్ దోమ కుట్టడం ద్వారా వ్యాపిస్తుంది ఈ దోమలు ముఖ్యంగా పగటిపూట కుడతాయి ఏడీస్ దోమలు ఇంటి పరిసరాల్లోని,నిలువ చేసిన నీటిలో డ్రమ్ములు, నీటి తొట్టిలు, వాడని టైర్లు, కొబ్బరి చిప్పలు, పాడైపోయిన కూలర్లు, వాడని మూతలు పగిలిన కుండలు, మొదలైన వాటిలో గుడ్లు పెట్టి వృద్ధి చెందుతాయి అని తెలిపారు.

లక్షణాలు... దోమ కుట్టిన వారం తర్వాత ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం వస్తుంది, కళ్ళు కదిలించలేని పరిస్థితి ఎదురవుతుంది, ఎముకలు కండరాల్లో భరించలేని నొప్పి వస్తుంది, కొందరి శరీరంపై పొక్కులు దద్దుల్లు వంటివి వస్తాయి, కొన్నిసార్లు వాంతులు, వికారం, రక్తంతో కూడిన మలవిసర్జన కనిపిస్తాయి,ఈ వ్యాధికారక వైరస్ రక్తంలో ఉత్పత్తి అవుతున్న ప్లేట్లెట్స్‌ను తినేస్తుంది. ఫలితంగా రక్తంలో ప్లేట్లెట్ల సంఖ్య గణనీయంగా తగ్గి అంతర్గత రక్తస్రావం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, కొన్ని పరిస్థితుల్లో ఈ వ్యాధి అపస్మారక స్థితి ప్రమాద స్థాయికి చేరడాన్ని డెంగ్యూ షాక్ సిండ్రోమ్‌గా చెప్పవచ్చని తెలిపారు. ఈ లక్షణాలు ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా దగ్గర్లోని వైద్యుల సూచనల మేరకు మాత్రమే చికిత్స అందించి తగిన జాగ్రత్తలు పాటిస్తామన్నారు.

నవతెలంగాణ: బోదకాలు (ఫైలేరియా) ఎలా అరికడతారు..?

డాక్టర్ పుట్ల శ్రీనివాస్:బోధకాలు క్యూలెక్స్ దోమ కుట్టడం ద్వారా వ్యాపిస్తుంది. ఈ దోమలు 12లో..

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవ తెలంగాణ- రాయపోల్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దౌల్తాబాద్ 2002-2003 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మేము దౌల్తాబాద్ మండల కేంద్రంలో పదవ తరగతి పూర్తయిన తర్వాత మళ్లీ 21 సంవత్సరాల తరువాత ఈ విధంగా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మేము ఈ రోజు ఇంత గొప్ప స్థాయికి రావడానికి మా గురువులే కారణమని తల్లి, తండ్రి తరువాత ఎవరైనా గురువులను గౌరవించాలన్నారు. త్రిమూర్తులు అంటే తల్లి, తండ్రి, గురువు అన్నారు. మేము గురుదక్షణ కింద వారికి ఏమిచ్చినా కాని వారు రుణం తీర్చుకోలేమని తెలిపారు. ప్రతి వ్యక్తి తన జీవితంలో కత్తిపోటు తప్పిన గాని కలంపోటు తప్పదన్నారు. ఒక చిన్న అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ దేశ అత్యున్నత పదవి అయిన ప్రధాని, రాష్ట్రపతి వరకు ఎవరైనా పాఠశాలకు వెళ్లకుండా గురువుల చేత విద్య బుద్ధులు అభ్యసించకుండా సాధించలేమన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని అలాంటి గొప్ప ఉపాధ్యాయులు మాకు దొరకడం ఎంతో అదృష్టమని అన్నారు. మాకు తల్లిదండ్రులు జన్మనిచ్చి ఈ ప్రపంచానికి పరిచయం చేస్తే మేము ఇంత గొప్ప స్థాయికి ఎదగడానికి మా గురువులే కారణమన్నారు. జీవితాంతం మా గురువులకు రుణపడి ఉంటామని వారిని ఎల్లవేళలా గుర్తించుకుంటామని తెలియజేశారు. అలాగే గురువులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులందరినీ కలుసుకోవడం చాలా సంతోషకరం అన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు తమ కంటే ఉన్నత స్థాయికి ఎదిగితే దానికి మించిన గురుదక్షిణ లేదన్నారు.



విద్యార్థులదరూ గొప్ప స్థాయికి ఎదిగి సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబురావు, మురళీకృష్ణ, వీర ప్రతాప్ గౌడ్, బ్రహ్మం, లక్ష్మా గౌడ్, నర్సింలు, శ్రీనివాస్, నాగిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అరుణ, పెంటయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని నాగపురి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు. వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకేచోట చదువుకున్నారు.పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో సెటిల్ అయ్యారు. అదే పాఠశాలలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి వాతావరణం నెలకొంది. నాటి రోజుల్లో తరగతి గదిలో జరిగిన మధుర జ్ఞాపకాల గురించి సరదాగా మాట్లాడుకున్నారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. అనంతరం పాఠశాల అభివృద్ధి కోసం రూ.21 వేలను ప్రధానోపాధ్యాయుడు ఎలికట్టె ఐలయ్య కు అందజేశారు.

10 పేజి తరువాయి... (ముఖాముఖి)

నీటిలో పెరుగుతాయి.

లక్షణాలు...వ్యాధికారక క్రిమి శరీరంలో ప్రవేశించిన కొన్ని సంవత్సరాలకు గాని వ్యాధి లక్షణాలు బయటపడవు. తరచూ వచ్చే జ్వరం, చంకల్లో గజ్జల్లో బిళ్ళలు కట్టడం, శరీరంలోని అవయాల వాపు ప్రత్యేకంగా కాళ్లు చేతులు స్తనాలు జ్ఞానేంద్రియాలు నొప్పి పుట్టడము. ఈ వ్యాధి ఎవరికైనా సోకే అవకాశం ఉంది. ఈ వ్యాధి ఎలాంటి తీవ్ర పరిమాణాలకు దారి తీయైనప్పటికీ వ్యాధిగ్రస్తులు మానసిక వ్యవస్థ, శారీరక ఇబ్బందులు, ఎక్కువ పట్టణ ప్రాంతాలకే పరిమితం అనుకున్న ఈ వ్యాధి ఇప్పుడు పల్లెల ప్రాంతాలకు కూడా వ్యాపిస్తుంది అని తెలిపారు.

చికిత్స.. బోధకాలు వ్యాధి రాకుండా సంవత్సరానికి ఒకసారి డీఈసీ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

నవతెలంగాణ: కలుషితమైన నీరు త్రాగడం, అపరిశుభ్రమైన హారం తినడం వలన వచ్చే వ్యాధుల ఎలా పరిష్కరిస్తారు.?

డాక్టర్ పుట్ల శ్రీనివాస్: డయేరియా.(అతిసార వ్యాధి) వాంతులు విరోచనాలు, కడుపు నొప్పి, దాహం నోరు ఎండిపోవడం చర్మం సాగే గుణం కోల్పోవడం మూత్ర విసర్జన తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

చికిత్స ...అపరిశుభ్రమైన ఆహారం తినడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు. తీవ్రమైన కడుపునొప్పి, చీపు బంక, రక్త విరోచనాలు అవుతాయి అని తెలిపారు. వెంటనే చికిత్స అందించి జాగ్రత్తగా తీసుకోవడం జరుగుతుందన్నారు.

నవ తెలంగాణ: ప్రజలను భాగ్యస్వామ్యం ఎలా చేస్తున్నారు.?

డాక్టర్ పుట్ల శ్రీనివాస్: జిల్లాలో ప్రజలు భాగస్వామ్యంతో అధికారులతో సమన్వయం చేసుకొని అవగాహన గ్రామాల వారిగా వారి ఇంటి పరిసరాలు చుట్టూ నీరు నిల్వ ఉండకుండా, చూసుకోవాలని తద్వారా దోమల వృత్తిని అరికట్ట వచ్చాని, తద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చు అని, పరిశుభ్రమైన సురక్షితమైన నీరు తాగడం వల్ల కలుషిత నీటి ద్వారా వచ్చే వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చుని వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు.

నవ తెలంగాణ: ప్రైవేట్ హాస్పిటల్ పై చర్యలు ఏంటి.?

డాక్టర్ పుట్ల శ్రీనివాస్:సిద్దిపేట జిల్లాలో ప్రవేట్ హాస్పిటల్ ఎస్టాబ్లిష్మెంట్ రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం జీవో ఎమ్మెస్ నంబర్ 64 ప్రకారం ప్రైవేట్ హాస్పిటల్ అన్ని రిజిస్ట్రేషన్ చేసుకొని ఉండాలి. రిజిస్ట్రేషన్ చేసుకోకుండా అలాంటి హాస్పిటల్ గుర్తించి లైసెన్స్ రద్దు చేయబడతాయన్నారు.

నవ తెలంగాణ: ప్రైవేట్ హాస్పిటల్లో విపరీతంగా ఆపరేషన్లు చేస్తున్నారు దానిని ఎలా అరికడతారు.? డాక్టర్ పుట్ల శ్రీనివాస్: కొత్త చట్ట ప్రకారం జిల్లాలో ఏ హాస్పిటల్ అయినా నార్మల్ ఆపరేషన్ చేయకుండా మా దగ్గరికి విషయాలు వస్తున్న వెంటనే హాస్పిటల్‌ను రిజిస్ట్రేషన్ లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

నవతెలంగాణ: ఈ సీజన్లో అన్ని సమస్యలు ఎలా ఎదుర్కొంటారు.?

డాక్టర్ కుట్ల శ్రీనివాస్: జిల్లాలో సీజన్లో అర్బన్ ప్రైమరీలు, ప్రైమరీ హెల్త్ సెంటర్లు కలిపి 37 ఉన్నవి. అందులో జిల్లాలో సిబ్బంది ఆశాలు 834, కాంటాక్ట్ నర్సింగ్ 51 మొత్తం ఉద్యోగస్తులు 1362 పనిచేస్తున్నారు. జిల్లాలో ఈ సీజన్లో సిబ్బంది అప్రమత్తంగా ఉన్నామని తెలిపారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు



గురువే సర్వలోకానాం- గురువుల స్థానం పరమపూజ్యనీయం. 35 సం.. ల సుదీర్ఘయానంలో ఎందరో విద్యార్థులకు దిక్సూచి , అంతర్జాతీయ భాష ఆంగ్ల బోధకురాలు ఎస్ఏ ఆంగ్లంగా శ్రీమతి శ్యామల గారి ఉద్యోగ పదవీ విరమణ శుభాకాంక్షలు. ఉద్యోగ విరమణ అనేది జీవితానికి కాదని, కేవలం ఉద్యోగానికి మాత్రేమనని తెలియంజేస్తున్నారం. పిల్లాపాపలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ల జీవిత గమనాన్ని కొన సాగించాలని మనసారా కోరుతున్నాము. పదవీ విరమణ అనేది

ధన్యవాదములతో

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా వంగపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ ఆర్యవైశ్య సభ్యుల సర్వసభ్య సమావేశం ఆదివారం పట్టణ కేంద్రంలోని శివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం చేర్యాల పట్టణ అధ్యక్షుడిగా వంగపల్లి శ్రీనివాస్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని ఆయన నివాసంలో శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు వంగపల్లి వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి తడక లింగం, ఉప్పల నాగరాజు, జిల్లా రాజేశం పాల్గొన్నారు.

భారత్ ఘన విజయంపై మంత్రి హర్షం



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

టీ20 క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్లో భారత్ ఘన విజయం సాధించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. 17 ఏళ్ల నిరీక్షణ తరువాత టీ20 వరల్డ్ కప్‌లో భారత్ విజయం పట్ల తనకు సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఈ సందర్భంగా కెప్టెన్ రోహిత్ బృందానికి అభినందనలు తెలిపారు. భారత్ టీ20 ప్రపంచ కప్ గెలవడం పట్ల దేశ ప్రజలకు, క్రికెట్ అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం రేపటి భవిష్యత్ క్రీడాకారులను మరింత ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు.

రైతు భరోసా పై అవగాహన



నవ తెలంగాణ - హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ విశాల పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో రైతు వేదికల రైతు భరోసాపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. రైతు భరోసా "పై రైతుల యొక్క సలహాలు,సూచనలు, అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో డీఏఓ, ఏఓ, సీఈఓ, సంఘం డైరెక్టర్లు, ఏఈఓ, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షునికి పరామర్శ

- పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామిని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. ఆదివారం కొద్దీ రోజుల క్రితం ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని ఘనపూర్ లోని తన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.ఆయన వెంట ఎంపీపీ గాంధరి లత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దుబ్బక నియోజ కవర్గ కో ఆర్డినేటర్ మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి(అమర్), దౌల్తాబాద్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, పిషర్ మెన్ రాష్ట్ర కార్య దర్శి రేపాక తిరుపతి, నాయకులు విజయ పాల్‌రెడ్డి, కొంగరి నర్సింలు, మద్దెల స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లాల్, గణేష్ తదితరులు ఉన్నారు.

జనసేన బలోపేతానికి కృషి

- సమావేశంలో జనసేన నాయకులు



నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్,

జనసేన పార్టీని తెలంగాణలో సిద్దిపేట జిల్లాలో బలోపేతం చేయడానికి తమ వంతుగా కృషి చేస్తామని జనసేన పార్టీ నాయకులు మురార్‌కార్ సాయికుమార్, శివకుమార్ ధర్మేందర్‌లు తెలిపారు. ఆదివారం సిద్దిపేట అర్బన్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాకతో సిద్దిపేట జిల్లాలో జనసేనకు ఊపు వచ్చిందని అన్నారు. పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికేందుకు వచ్చిన జనసైనికులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. భవిష్యత్తులో గ్రామ గ్రామాన జనసేన కమిటీలను ఏర్పాటు చేసి జైన సైనికుల ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో నాయకులు కనకరాజు, రాజేష్, కన్నయ్య, ప్రసాద్, భరత్, దినేష్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి మామ అల్వాల మల్లయ్య పరమపదించిన విషయం విజేతమే. కాగా ఆదివారం ఆయన దశదినకర్మకు టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, ములుగు మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, బుక్క రమేష్, తిగుల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కప్పెర భాను ప్రకాష్ రావు, ములుగు మండల మాజీ ఎంపీపీ వెంకటరామిరెడ్డి, విష్ణు రెడ్డి, క్యాసారం బాబా, రాజు, అనిల్ రెడ్డి, హాజరయ్యారు. వారి ఆత్మకు శాంతి కలగాలని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల మండలంలోని అర్జున్ పట్ల, గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు. ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు 31 సంవత్సరాల తర్వాత తమ చిన్ననాటి స్నేహితులను కలవడం ఆనందంగా ఉందని తెలిపారు. అంతకుముందు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను. శాలువా మెమొండలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు .


వేం నరేందర్ రెడ్డిని కలిసిన చక్రధర్ గౌడ్



నవ తెలంగాణ - సిద్ధిపేట

ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగ కలిసినట్లు ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ తెలిపారు. ఆదివారం చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ అంశాలను ఆయనతో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి



నవ తెలంగాణ మిరుదొడ్డి

ఉద్యోగరీత్యా పదవి విరమణ తప్పనిసరి విద్యుత్ కనకయ్య, శ్రీకాంత్‌లున్నారు. ఆదివారం దుబ్బాక నియోజకవర్గం డివిజన్‌లో పనిచేస్తున్న విద్యుత్ ఏడి రాంబాబు పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాంబాబు దుబ్బాక డివిజన్లో ప్రజలకు, రైతులకు విద్యుత్ పరంగా చేసిన సేవలు మరువలేవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు

రూ.16742 కోట్లతో... రుణ ప్రణాళికలు



- పంట రుణాలకు రూ.3328 కోట్లు
- చిన్న తరహా పరిశ్రమలు, గృహా నిర్మాణానికి రుణాలు
- 2024-25 వార్షిక ప్రణాళికలు అమలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

వ్యవసాయ, సామాజిక, వ్యాపారాలతో పాటు సొంత ఇంటి నిర్మాణం, చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహకాల అందించేందుకు ప్రతి ఆర్థిక సంవత్సరం వార్షిక ప్రణాళికలు ఖరారు చేసి అమలు చేయాలి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణ ప్రణాళికలు రూపొందించారు. సరిపడ ఆర్థిక పరిపుష్టి ఉంటే తప్ప ఈ ఏడాది రుణ ప్రణాళికలు వంద శాతం గ్రౌండింగ్ అయ్యే పరిస్థితి ఉండదు. గతేడాది రుణ ప్రణాళికల్లో 204 శాతం వరకు లక్ష్యాన్ని చేరుకున్న పరిస్థితి ఉంది. ఈ ఏడాది కూడా అదే తీరుగా రుణ లక్ష్యాన్ని చేరేలా బ్యాంకర్లు రుణ సదుపాయం కల్పించేలా లీడ్ బ్యాంకు పర్యవేక్షిస్తుంది. జిల్లా వ్యాప్తంగా 31 రకాల బ్యాంకులుండగా వీటి పరిధిలో 250 బ్రాంచీలు పనిచేస్తున్నారు. వీటి పరిధిలో సేవింగ్, కరెంట్ ఖాతాదారులున్నారు. వీరందరికీ వివిధ రకాల రుణాల్ని అందజేస్తాయి. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో రైతులకు సాగు చేసే పంటల కోసం పెట్టుబడిగా పంట రుణాలిస్తారు. అదే విధంగా చిన్న తరహా పరిశ్రమల్ని నెలకొల్పేందుకు కూడా రుణాలిస్తారు. ముఖ్యంగా సొంతింటి కళను సాకారం చేసేందుకు బ్యాంకర్లు గృహా నిర్మాణం, కొనుగోలు కోసం తక్కువ వడ్డీలకే రుణ సదుపాయం కల్పిస్తున్నారు. సామాజిక వర్గాలకు స్వయం ఉపాధి, ఉన్నత చదువుల కోసం విద్యా రుణాలు, సాంప్రదాయేతర ఇంధన వనరుల అభివృద్ధి కోసం కూడా రుణ సదుపాయం కలదు.

రుణం	కోట్లల్లో...
పంట రుణాలు	రూ.3328.19 కోట్లు
వ్యవసాయ అనుబంధ	రూ.2029.93 ,,
గృహ నిర్మాణం, కొనుగోలు	రూ.310.90 ,,
ప్రాధాన్యత రంగాలు	రూ.7883.50 ,,
చిన్న తరహా పరిశ్రమలు	రూ.3081.29 ,,
సాంప్రదాయ ఇందన వనరులు	రూ.7.5 ,,
సామాజిక సదుపాయాల కల్పన	రూ.51.49
మొత్తం రుణ లక్ష్యం	రూ.16742 కోట్లు

2024-25 వార్షిక రుణ ప్రణాళిక

సంగారెడ్డి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.16742 కోట్ల వార్షిక ప్రణాళికలు ఖరారు చేశారు. ఇందులో పంట రుణాలు రూ.3328.19 కోట్ల రూపాయలు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.2029.93 కోట్లు, గృహా నిర్మాణం, కొనుగోలు కోసం రూ.310.90 కోట్లు, చిన్న తరహా పరిశ్రమలకు రూ.3081.29 కోట్లు, ప్రాధాన్యత రంగాలకు రూ.7883.50 కోట్లు, విద్యా రుణాలకు రూ.48.60 కోట్లు, సామాజిక సదుపాయాల కల్పనకు రూ.51.49 కోట్లు, సాంప్రదాయేతర ఇందన వనరులకు రూ.7.50 కోట్లు, ఎగుమతులకు ప్రోత్సాహం కోసం రూ.0.80 లక్షల చొప్పున రుణాలివ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్ణయించిన రుణ ప్రణాళికల్ని అమలు చేసేందుకు ఆయా బ్యాంకర్లు ఇప్పటికే కార్యాచరణ మొదలు పెట్టాయి.

200 శాతం లక్ష్యాన్ని చేరే దిశగా అమలు

వార్షిక రుణ ప్రణాళికల్ని 200 శాతం అమలు చేసేదుకు బ్యాంకర్లు పనిచేసేలా లీడ్ బ్యాంక్ పర్యవేక్షిస్తుంది. జిల్లా స్థాయిలో బ్యాంకర్లు, వివిద శాఖల అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయా రంగాలకు బ్యాంకులు, బ్రాంచీల వారిగా రుణ ప్రణాళికల్ని ఖరారు చేశారు. గతేడాది నిర్ధేశించిన రుణ లక్ష్యాన్ని 204 శాతం ప్రగతిని సాధించారు. ఈ ఏడాది కూడా అంతకు మించి రుణ లక్ష్యాన్ని చేరుకునేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు పంట రుణాలిచ్చే ప్రక్రియ మొదలైంది. అలాగే వ్యవసాయ అనుబంధ రంగాలకు కూడా రుణాలిస్తున్నారు.

ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకై ఉద్యమించాలి

- మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు మార్చుకోవాలి
- ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ అమలు చేయాలి
- సమాజ మార్పు కోసం రాజకీయాలు తప్పనిసరి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్



నవతెలంగాణ - కొమురవెల్లి


కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు కోసం శ్రేణులు ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డీ అబ్బాస్ పిలుపునిచ్చారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో రెండు రోజులపాటు జరిగే జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు. సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారిని అన్ని రంగాల్లో చైతన్య పరిచేందుకు యువత రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయాలని ఆకాంక్షించారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల దేశ సంపద కొల్లగొట్టబడుతుందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు రోజురోజుకు కనుమరుగవుతున్నాయని, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలపై మోయలేని భారం పడుతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను పెట్టుబడుదారులకు దోచిపెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బొగ్గు గనులను వేలం వేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. నీట్ పరీక్ష పేపర్లను లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ కలిగిన సంస్థలన్నింటిని తన గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్షాల పైన కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఈడీసీబీఐ లాంటి దర్యాప్తు సంస్థల చేత దాడులు చేయిస్తూ దేశంలో అప్రజాస్వామిక పాలన సాగిస్తున్నారన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా మాయమాటలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. అర్హులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, ప్రతి మహిళకు రూ. 2500 వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, రైతు భరోసా లాంటి అనేక హామీలు ప్రజలకు ఇచ్చారని ఈ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో రైతులను, పేదలను ఏకం చేసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. సీపీఎం పార్టీ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం పోరాటాలు నిర్మిస్తూ పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఉద్యమిస్తుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో ప్రజల్ని సమీకరించి బలమైన ప్రజా ఉద్యమాలకు నాయకత్వం కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.శిక్షణ తరగతులలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, కాముని గోపాలస్వామి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, సందరబోయిన ఎల్లయ్య, గొడ్డుగోర్ల భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, బద్దిపడగ కృష్ణారెడ్డి, తాడూరు రవీందర్, అత్తిని శారద, అమ్ముల బాల నరసయ్య,దాసరి ప్రశాంత్ నాయకులు తేలు ఇస్తారి, బక్కెల్లి బాలకిషన్,ఆరుట్ల రవీందర్ జిల్లాలోని పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'మన లైబ్రరీ'ని సందర్శించిన ఎస్వీకే బృందం

- నిర్వహణ బేష్ : ఎస్వీకే కార్యదర్శి

ఎస్.వినయ్ కుమార్



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రగతి నర్సింగ్ హెూమ్ వైద్యులు డాక్టర్ శివబాబు విజయలక్ష్మిలు నిర్వహిస్తున్న 'మన లైబ్రరీ'ని ట్రస్టీల నిర్వాహకులు భాస్కర్ బృందంతో కలిసి ఎస్వీకే బృందం ఆదివారం పరిశీలించింది. ఈ సందర్భంగా ఎస్వీకే కార్యదర్శి, నవతెలంగాణ మాజీ ఎడిటర్ ఎస్.వినయ్‌కుమార్ మాట్లాడుతూ..మన లైబ్రరీలో ఎంతమంది విద్యార్థులు వచ్చి పుస్తక పట్టణ చేస్తున్నారు.. ఏ ఏ రకమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయో పరిశీలించారు. తెలుగు ఆంగ్లంతో పాటు ఉర్దూ పుస్తకాలను నిర్వహించడం పట్ల అభినందించారు. జహీరాబాద్‌లో ఉర్దూను అభ్యసించే వారు ఎక్కువగా ఉన్నందున.. ఆ పుస్తకాలను కూడా లైబ్రరీలో ఉంచుతున్నట్టు మన లైబ్రరీ నిర్వాహకురాలు డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. పోటీ పరీక్షలకు హాజరయ్యేందుకు వివిధ రకాల శిక్షణతో పాటు పుస్తకాలను కూడా అందిస్తున్నట్టు వివరించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి.. వివిధ రకాల కథలను రాయించారు. ఆ కథలను పుస్తకాల రూపంలో ముద్రించి నిల్వపరిచే ఉంచినట్టు తెలిపారు. ఈ లైబ్రరీలో శిక్షణ పొందిన విద్యార్థులు వివిధ పోటీ పరీక్షల్లో రాణించి ఎన్నో కళాశాలలో సీటు సంపాదించారన్నారు. స్థానిక శ్రామిక విజ్ఞాన కేంద్రంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ, బట్టలు కుట్టేందుకు శిక్షణ, జూట్ బ్యాగులు కుట్టి మార్కెట్లో సరఫరా చేస్తున్న విధానాన్ని ట్రస్టీ డాక్టర్ శివ బాబు, కార్యదర్శి బి.రామచంద్రలను వినయ్‌కుమార్ బృందం అడిగి తెలుసుకున్నది. అనంతరం శ్రామికవిజ్ఞాన కేంద్రంలో బట్టలు కుట్టేందుకు నేర్చుకుంటున్న విద్యార్థులతో, నేర్పిస్తున్న వారితో మాట్లాడారు. జహీరాబాద్ మున్సిపాల్టీకి జూట్ బ్యాగులను, బట్ట బ్యాగులను తయారు చేసి సరఫరా చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వాటికి సంబంధించిన 1,40,000 బిల్లు నేటికీ పెండింగ్‌లో ఉందని దాంతో ఉపాధి కల్పించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. దాంతోపాటు ప్రతీయేడు పిల్లల పండుగలు, సైన్స్ డే, పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు వివిధ రకాల పోటీలను నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. నిర్వాహకులు చేస్తున్న కార్యక్రమాలు వాటికి సంబంధించిన ఫొటోస్ రికార్డుల నిర్వహణ లాంటివి పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం సభ్యులు మహిపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య వృత్తి పవిత్రమైనది

డాక్టర్ రాజుగౌడ్ ప్రముఖ వైద్యులు



నవతెలంగాణ-సంగారెడ్డి

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని ప్రముఖ వైద్యులు, మాజీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజు గౌడ్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రతినిధితో మాట్లాడారు. వైద్య వృత్తిలో సేవలంది స్తున్న వైద్యులు, సిబ్బందికి ఆయన డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం దేశంలో ప్రజారోగ్య పరిరక్షణ కోసం అవసరమైన వైద్యుల కొరత ఉందన్నారు. ప్రాచీన వైద్య పద్దతుల్లో అనేక మార్పులు వచ్చాయన్నారు. అత్యాధునిక పరిజ్ఞానం, స్పెషలైజేషన్ అభివృద్ధి చెందిన ఫలితంగా ప్రజలకు మెరుగైన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రభుత్వ ప్రయివేట్ భాగస్వామ్యంలో వైద్య రంగం మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరముందన్నారు. ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచాలన్నారు. సీజనల్ వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులు, యాక్సిడెంట్స్, అంతు చిక్కని కరోనా లాంటి వైరస్‌లు ప్రబలినా రోగులకు వైద్య సేవలందించడంలో డాక్టర్లు, సిబ్బంది అంకిత బావంతో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు వ్యాధుల పట్ల అవగహన కల్గి ఉండాలన్నారు. వ్యాధి బారిన పడకుండా జాగ్రతలు తీసుకోవడం ఉత్తమమన్నారు. సమాజమంతా ఆరోగ్యకరంగా ఉండాలని, అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఆరోగ్యం పట్ల జాగ్రతలు పాటించాల్సిన అవసరముందన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎన్నో సంవత్సరాలుగా వైద్య వృత్తిలో ఉంటూ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా సేవలందించానన్నారు. అదే విధంగా సాయిరాం, సహస్ర ఆసుపత్రుల ద్వారా ప్రజలకు తక్కువ ఖర్చుతో కూడిన అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. వివిద విభాగాలకు చెందిన వైద్య నిపుణులతో అన్ని రకాల వ్యాధులకు మెరుగైన వైద్య చికిత్సలు చేయబడుతున్నాయని పేర్కొన్నారు. పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న వాళ్లందరూ ప్రజల పట్ల అంకిత భావంతో సేవా దృక్పథంలో నడుచుకోవాలన్నారు.

వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచాలి

ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి అడివయ్య



నవతెలంగాణ-పటాన్‌చెరు

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆసరా పెన్షన్స్ పెంచుతామని కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని.. వికలాంగులకు రూ.6వేల పెన్షన్ ఇవ్వాలని ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి అడివయ్య డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక పటాన్‌చెరు డివిజన్ సదస్సు లయన్స్ క్లబ్ డివిజన్ అధ్యక్షురాలు యం. జయలక్ష్మి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో అడివయ్య మాట్లాడుతూ.. పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం వాటా 2011 నుంచి కేవలం రూ.300లే ఇస్తుందని.. దాన్ని రూ.3వేలకు పెంచాలన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటున్న కేంద్ర ప్రభుత్వం పెన్షన్స్ ఎందుకు పెంచడం లేదో చెప్పాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు, వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పెన్షన్స్ రూ.4వేలకు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు గడుస్తున్నప్పటికీ పెన్షన్స్ పెంపు గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయం కోసం 44,49,767 మంది ఆసరా లబ్దిదారులు ఎదురు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, 2016 ఆర్.పి.ఆర్.డి చట్టం అమలు వంటి వాటిని వెంటనే అమలు చేయాలన్నారు. 2016 ఆర్‌పీడబ్ల్యూడీ చట్టం కొత్తగా గుర్తించిన 14రకాల వైకాల్యాలకు సదరం సర్టిఫికెట్స్ ఇచ్చే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని జులై 3న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ధర్నాల్లో వికలాంగులు, వృద్దులు, వితంతువులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు యం జయలక్ష్మి, కార్యదర్శి నర్సిములు, ఉపాధ్యక్షులు బాలరాజు, రాజు సత్యానాయరణ, మనోజ్, రాజు, కృష్ణ, సుశీల, అరుణ, దుర్గ, మహేష్ ఖలీల్ పలు మండలాల వికలాంగులు పాల్గొన్నారు.

మృతిచెందిన పంచాయతీ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

- నిర్లక్ష్యం వహించిన పంచాయతీ సెక్రెటరీని సస్పెండ్ చేయాలి
- మృతదేహంతో చింతకుంట ప్రధాన రహదారిపై ధర్నా..

సీఐటీయూ మద్దతు



నవతెలంగాణ-జోగిపేట

ప్రమాదవశతు మురికి కాలువలో పడి మృతిచెందిన పంచాయతీ కార్మికుడు జంగంపేట ప్రకాష్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ డిమాండ్ చేశారు. మం డల పరిధిలోని చింతకుంట రహదారిపై మృతదేహంతో కుటుంబ సభ్యులు కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడు తూ.. ప్రకాష్ మృతిచెంది 24 గంటలు గడుస్తున్నా.. ప్రభు త్వం పరంగా ఎంపీడీవో, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు అటువైపు రాకపోవడం చాలా దుర్మార్గమన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీవిద్య నిర్లక్ష్యంగానే కార్మికుడు మృతి చెందాడని ఆరోపించారు. మృతుడి కుటుంబానికి కనీసం భరోసా కల్పించకపోవడం దారుణమన్నారు. విధులు నిర్వహిస్తూనే చనిపోయినా.. అధికారులు పట్టించుకోక పోవడం సరికాదన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం పరంగా తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ అక్కడికి చేరుకొని బాధితులను సముదాయించే ప్రయత్నం చేశారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి అధికారులు వస్తే గానీ తాము అక్కడి నుంచి వెళ్లబోమని వారు స్పష్టం చేశారు. పంచాయతీ కార్మికుడు దళితుడు కాబట్టే అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు విమర్శించారు. ఎంపీడీవో సూపరింటెండెంట్ అశోక్.. ధర్నా స్థలానికి చేరుకొని బాధితు లకు నచ్చజె చెప్పారు. కాగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా, అంత్యక్రియలు నిమిత్తం రూ.50 వేలు, ఇన్సూరెన్స్, పంచాయతీ తరపున ఆర్థిక సహాయం అందించాలని ఆందోళనకారులు ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయాన్ని జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవ తెలంగాణ - కొండపాక : మండల పరిధిలోని దుద్దెడ గ్రామ శివారులో హరిత హోటల్ సమీపమున మిద్దె పోచయ్య వ్యవసాయ పొలం వద్ద సిద్దిపేట-హైదరాబాద్ రాజీవ్ రహదారి ప్రక్కన ఒక గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపారు మగ వ్యక్తి రోడ్డు ప్రక్కన చెట్లలలో పడి చనిపోయి ఉన్నాడు. ఆ వ్యక్తి అందాజ 45-48 సం.ల వయస్సు ఉండి, శవమును గుర్తు పట్టడానికి విలులేకుండా ఉబ్బిపోయి, చర్మం ఉడిపోతుంది, ఎడమ కాలు మణికట్టు పై భాగం విరిగి ఉందన్నారు. మృతుడు నీలం, నలుపు గీతాల టీషర్ట్, బూడిద రంగు ప్యాంట్ కలదు. జేబులో వెతకగా ఎలాంటి వివరాలు తెలియలేదు. మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీ తరలించి భద్రపరచినట్లు తెలిపారు

దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు



దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని నవభారత్ నిర్మాణ యువసేన అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు. దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలంటూ మండలంలోని ఇస్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మడపటి రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మెట్టుశ్రీధర్ మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. అలాగే వారి హక్కుల కోసం మరియు సమస్యల పరిష్కారం కోసం చట్టసభల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. 2016 చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలుపరిచి వారిని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్బర్ సాబ్ లింగయ్య, మహేష్, సంపత్, శేఖర్, లక్ష్మి, పద్మ, అంబ బాయి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల డిమాండ్స్ డేను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్



కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 10న నిర్వహించే కార్మికుల డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. కనీస వేతనం రూ.26,000గా నిర్ణయించాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలనే డిమాండ్స్‌తో ఈ నెల 10న నిర్వహించే డిమాండ్స్ డే ను జయప్రదం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జీవోలకు సవరణ చేసినా.. వేతనాలు పెరగకపోగా తగ్గే అవకాశం ఉందని వాటిని సవరించి కనీస వేతనం రూ.26 వేలుగా ఉండేలా సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యునియన్ ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప, నాయకులు మోగులయ్య, గుండప్ప, శీను, తదితరులు పాల్గొన్నారు.

వలిమా వేడుకల్లో మంత్రితో కలిసి పాల్గొన్న తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్



సదాశివపేట మద్దికుంట ఎక్స్ రోడ్ కింగ్స్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బుదేరా తాజ్ దాబా యజమాని కుమారుడి వలిమా వేడుకల్లో రాష్ట్ర వైద్యశాఖ మంత్రిదామోదర్ రాజ నర్సింహతో కలిసి టీఎస్ఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ పాల్గొన్నారు. వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. సంతోష్, జి. చంద్రశేఖర్, ట్రెజరర్‌గా జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు సన్మానం



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జోగిపేటలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రిటైర్డ్ ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, సభ్యులు మనోహర్ ప్రసాద్, పాండురంగం, శేఖర్, సదాశివ గౌడ్, శ్రీరాములు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ల నోటిఫికేషన్ విడుదల పట్ల హర్షం



నవతెలంగాణ-మునిపల్లి

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం సంతోషకరమని మునిపల్లి వైద్యాధికారి మనుజారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూ.. ముందుగా అందరు డాక్టర్లకు, ప్రజలకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ల కొరత ఎక్కువగా ఉందని, అందుకు ప్రభుత్వం గుర్తించి నోటిఫికేషన్ విడుదల చేయడం సంతోషకరమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ఉచిత షుగర్ పరీక్ష వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట



జూలై-1 డాక్టర్స్ డే సందర్భంగా పర్మినెంట్‌గా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్ష వైద్య శిబిరం ప్రారంభిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ కె.అనంతరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేక రులతో మాట్లాడారు. జూలై 1 డాక్టర్స్ డే సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. స్థానిక డి.ఎన్.రెడ్డి ఆసుపత్రి ఆవరణలో ఉచిత షుగర్ పరీక్షలు చేస్తాం"న్నారు. ప్రతీ శనివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఉచిత షుగర్ పరీక్షలు చేస్తారన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

డాక్టర్లకు సన్మానం..

జూలై 1న డాక్టర్స్ డే సందర్భంగా జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డాక్టర్లకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్, అధ్య క్షులు అల్లె శ్రీకాంత్ లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో డాక్టర్లను సన్మానం చేయడం జరుగుతు ందన్నారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యులు విధిగా హాజరుకావాలని కోరారు.

పుల్కల్ ఉమ్మడి మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ ఉమ్మడి మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీ వంగా ఎన్నుకు న్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా శివరత్నం, ఉపాధ్యక్షు లుగా అజ్మత్ పాషా, పోచయ్య ప్రధాన కార్యదర్శిగా మల్లేశం, జాయింట్ సెక్ర టరీగా మహమ్మద్ సాదక్ అలీ, నరసింహ గౌడ్, కోశాధికారిగా బోయిని శ్రీనివాస్, సలహాదారులుగా లస్కరి ఆంజనేయులు, లక్ష్మీనారాయణ సభ్యులుగా దినేష్ రాథోడ్, దిగంబర్, షాకీర్ పటేల్, బాలయ్య, మున్వర్ అలీ, కృష్ణ కాంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భీమ్ ఆర్మీ నూతన కమిటీ అధ్యక్షులుగా తుకారం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నియోజకవర్గ భీమ్ ఆర్మీ నూతన కమిటీ అధ్యక్షులుగా అనుముల తుకారాంను ఎన్నుకున్నారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లోసురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు శంకర్, ప్రధాన కార్యదర్శిగా గైని నవీన్, కార్యదర్శిగా శ్రీపతిని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ ఇన్చార్జ్ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తున్న భీమ్ ఆర్మీ సంస్థను ముందుకు తీసుకుపోవడానికి నిరంతరం ప్రయత్నిస్తా నన్నారు. అనంతరం తుకారాం మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల కోసం.. అలాగే భీమ్ ఆర్మీ సంస్థకై నిరంతరం కృషి చేస్తానన్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పజెప్పడం పట్ల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

భవసార్ క్షత్రియ సమాజ్ అధ్యక్షుడిగా సుమన్

నవతెలంగాణ-జోగిపేట



పట్టణ భవసార్ క్షత్రియ సమాజ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహేశ్వర్ సుమన్, గౌరవ అధ్యక్షుడిగా తాండలి విట్టల్‌రావు, ఉపాధ్యక్షుడిగా పతాలే సుభాష్, కోశాధికారులుగా పటాల వెంకటేశం, చోల్కర్ సంతోష్, సహాయ కార్యదర్శి గా తాండ్లే శ్రీనివాస్, దాండ్గే ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా పతంగి నవీన్, పతంగి అశోక్, నౌలె శంకర్, విజయ్ సాయి ముధల్కర్, గనూరే వినోద్, గనూరే నవీన్, భరాడే రఘువీర్, ముదల్కర్ సురేష్ ఎన్నికయ్యారు.

'మన్ కి బాత్'లో పాల్గొన్న బీజేపీ శ్రేణులు



నవతెలంగాణ-సంగారెడ్డి

మూడోసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ ఎన్నికైన తర్వాత 111వ మన్‌కి బాత్ కార్యక్రమాన్ని సంగారెడ్డి బీజేపీ పట్టణ కార్యాలయంలో పట్టణా ధ్యక్షులు ద్వారకా రవి అధ్యక్షతన, మన్ కీ బాత్ ప్రోగ్రాం కన్వీనర్ దోమల విజయకుమార్, కో-కన్వీనర్ అజయ్ ఆధ్వ ర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని వీక్షించారు. దోమల విజయకుమార్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ప్రతినెల చివరి ఆదివారం రోజు జరుగుతుందని దేశంలో యువత నైపుణ్యాన్ని ప్రస్తావిస్తూ నూతన ఆవిష్కరణ చేస్తున్న యువతను ప్రోత్సహిస్తూ ప్రసంగం జరుగుతుందన్నారు. ఈ ప్రోగ్రాం అనంతరం ప్రోగ్రాం కన్వీనర్ దోమల విజయకుమార్, అజయ్ పట్టణ కమిటీ ద్వారా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, పోచారం రాములు, మున్సిపల్ కౌన్సిలర్ మందుల నాగరాజ్, మాజీ మున్సిపల్ కౌన్సిల్ శ్రీపతిరావు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టణ అధ్యక్షురాలు తేజస్విని, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి శివ, లింగమూర్తి, లక్ష్మి బాల మురళి, స్వరూప అభి, సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవలో ముందుంటాం

- జెడ్పీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, ఎంపీపీ రవీందర్ గౌడ్

నవతెలంగాణ-జిన్నారం



ప్రజా సేవకు నిరంతరం కృషి చేస్తామంటూ సంగారెడ్డి జిల్లా జెడ్పీవైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం ఎంపీపీ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల సర్వసభ్య సమావేశం సందర్భంగా.. వారు ఐదేళ్ల పదవీ కాలాన్ని పురస్కరించుకోవడంతో వీడ్కోలు, సన్మాన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము ప్రాతినిథ్యం వహించిన ఈ ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండి.. ప్రజా సేవలో ముందుంటామన్నారు. గడిచిన ఐదేండ్ల కాలంలో అన్ని వర్గాల సహాయ సహకారాలు అండదండలతో అభివృద్ధికి తమవంతు కృషి చేశామన్నారు. ఇన్నిరోజులు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు నాయకులు యువకులు, ఉద్యో గులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, జిన్నారం మండ లంలోని వివిధ ప్రాంతాల నాయకులు జర్నలిస్టులు వారిని ప్రత్యేకంగా సన్మానించారు. ఎంపీపీ అధ్యక్షులు రవీందర్ గౌడ్ స్వయంగా మెమోంటోలు అందజేసి జడ్పీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, ఎంపీటీసీలను, జర్నలిస్టులను అధికారులను నాయకులను సన్మానించారు.

అంతకుముందు సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ రవీందర్ గౌడ్ సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, ఎంపీడీవో అరుణ రెడ్డిల సమక్షంలో ప్రారంభం కాగా.. వివిధ అంశాలపై సభలో సభ్యులు సమస్యలు లేవనెత్తారు. విద్యుత్ సంబంధిత అంశంపై రాజు మాట్లాడుతుండగా.. కాజిపల్లి ఎంపీటీసీ భార్గవ్, వావిలాల పీఏసీఎస్ చైర్మన్ శంకర్ రెడ్డిలు కలుగజేసుకొని గంటల తరబడిగా పవర్ కట్ ఎందుకు జరుగు తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ఈ విషయంలో ఎంపీపీ , జెడ్పీవైస్ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్లు భవనాల అంశంపై ఆర్అండ్‌బి ఏఈ మాట్లాడుతుండగా.. అన్నారం, జిన్నారం మధ్య రహదారి మార్గం అధ్వానంగా తయారయిందని.. తూతూ మంత్రంగా మరమ్మతులు చేపడితే ఎలా అంటూ పీఏసీఎస్ చైర్మన్ శంకర్ రెడ్డి తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా భూ ఆక్రమణలు, రేషన్ దుకాణాల్లో సమస్యలు లాంటి పలు విషయాలపై సభలో వాడీవేడీగా చర్చ సాగింది. అలాగే వివిధ శాఖ అధికారులు సభకు పలు విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, ఎంపీటీసీలు బోరెద జానా బాయి, కోరబోయిన లావణ్య నరేష్, సంతోషి మహేష్ స్వాతి ప్రభాకర్ రెడ్డి, మండ ల కో ఆప్షన్ నెంబర్ ఇంతియాజ్, ఎంపీఓ సంతోష్ కుమార్, ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్, రాములు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ రవీందర్ గౌడ్‌ను సన్మానించిన కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన అభినందన సభలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదేండ్ల పదవీకాలం ముగియనున్న సందర్భంగా ఎంపీపీ రవీందర్ గౌడ్‌తో పాటు జిన్నారం జెడ్పీటీసీ, జడ్పీ వైస్‌చైర్మెన్ ప్రభాకర్‌కి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. మండల అభివృద్ధిలో కీలక సేవలను అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండిత్ నాయక్ సేవలు అభినందనీయం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కోపరేటివ్ బ్యాంకు ఉద్యోగి పండిత్ నాయక్ సేవలు చిరస్మరణీయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన పండిత్ నాయక్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. నారాయణఖేడ్ మండలంలోని చల్లా గిద్ది తాండా అనే మారుమూల గ్రామంలో జన్మించిన పండిత్ నాయక్.. కోపరేటివ్ ఉద్యోగి స్థాయికి ఎదిగి జిల్లా స్థాయిలో మంచిపేరు తెచ్చుకున్నాడని కొనియాడారు. అంతేకాకుండా వారి తాండాలో మొదటి ఉద్యోగం సాధిం చిన ఘనత కూడా ఆయనకే దక్కిందన్నారు. మిగతా వారిని కూడా చదువుకోవాలని ప్రోత్సహించడంతో.. ఈరోజు తాం డాలో ఎంతోమంది ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. అత్యధిక మంది ఉద్యోగస్తులు గలతాండా జిల్లాలోనే గుర్తిం పు కూడా వచ్చిందని అభినందించారు. పండిత్ నాయక్ తన తండ్రి పట్లోళ్ల కిష్టారెడ్డికి అత్యంత ఆప్తుడని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీ బ్యాంక్ మాజీ చైర్మెన్ జైపాల్‌రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రెటరీ పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్‌సెట్, రాణాప్రతాప్, రమేష్ చౌహన్, పండరెడ్డి, శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'నీట్' పేపర్ లీకేజీపై మోడీ ఎందుకు స్పందించట్లేదు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



దేశానికి కావాల్సిన డాక్టర్లను తయారుచేసే నీట్ పరీక్ష పేపర్ల లీకేజీపై ప్రధాని మోడీ ఎందుకు స్పందించడం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమెల మాణిక్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు జడ్జితో న్యాయవిచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సీపీఐ(ఎం) కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో యుద్ధాలను ఆపే ప్రధాని మోడీ.. మన దేశంలో డాక్టర్లను తయారుచేసి నీట్ పరీక్ష పేపర్ లీకేజీలను ఆపలేకపోయారని ఎద్దేవా చేశారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష పేపర్ లీకేజ్‌పై పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నా.. ప్రధానికి మాత్రం చీమకుట్టినట్టు కావడం లేదన్నారు. మోడీ నాయకత్వంలో బీజేపీ/ఎన్డీయే పాలనలో ఉన్నత చదువుల కోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షల్లో అవకతవకలు, లీకేజీలు సర్వసాధారణంగా మారాయన్నారు. విద్యార్థుల జీవితాలు గందరగోళం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీహార్, గుజరాత్‌ల్లో ప్రశ్నాపత్రాలు లీకు చేశారని.. పెద్దఎత్తున అవకతవకలు జరిగాయన్నారు. పరీక్షలు రాసిన 24లక్షల కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. నీట్ పరీక్ష పేపర్ల లీకేజీ పై సుప్రీంకోర్టు జడ్జితో వెంటనే న్యాయ విచారణకు ఆదేశించాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని, నీట్‌ను రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, నీట్ పరీక్ష రాష్ట్రాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నారాయణఖేడ్ డివిజన్ నాయకులు నల్లవల్లి రమేష్, సతీష్, మోషప్ప, అరుణ్, రాములు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని ఆత్మకూర్ నుంచి ఏటిగడ్డసంగెం మీదుగా మాలపాడ్ గ్రామం వరకు పూర్తిగా ధ్వంసమైన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏటిగడ్డసంగెం గ్రామంలో గుంతలమ యమైన రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ గ్రామ యువకులతో కలిసి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆదివారం రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. ఆత్మకూరు నుంచి ఏటిగడ్డ సంగెం మీదుగా మాలపాడు వరకు ఉన్న రోడ్డు అడుగడుగునా పెద్దపెద్ద గుంతలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండల కేంద్రానికి రాకపోకల కోసం ఉన్న ఈ ఒక్క రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. గుంతలమయమైన రోడ్డుతో బస్సు కూడ రావట్లేదన్నారు. దాంతో విద్యార్థులు పాఠశాలకు, కళాశాలకు వెళ్లలేని దుస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. గుంతలమయమైన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్,గ్రామ యువకులునాగరాజు, పి.అనిల్, నాగరాజు, మాణిక్యం, నవీన్, ప్రభాకర్, మల్లేషం, మోహన్, శ్రీకాంత్,రాజు, గణేష్, ప్రవీణ్,రామకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లయనిస్టిక్ 2023-24 జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి







లయనిస్టిక్ 2023-24 సంవత్సర జనరల్ బాడీ సమావేశాన్ని ఆదివారం జేఆర్ఆర్ గార్డెన్ పోతిరెడ్డిపల్లిలో నిర్వహించారు. లయన్ మంగళపర్తి వెంకటేశం అధ్యక్షతన డిస్ట్రిక్ట్ చైర్మెన్ లయన్ పి.రాములు గౌడ్, విజయేందర్ రెడ్డి ముఖ్య అతిధిలుగా నిర్వహించిన ఈ సర్వసభ్య సమావేశంలో సభ్యులందరి ఏకగ్రీవ తీర్మానంతో 2024-25 సంవత్సరానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జార్జి మ్యాథ్యు కార్యదర్శిగా నాయికోటి రామప్ప, కోశాధికారిగా శేషత్వం క్రిష్ణ, ఉపాధ్యక్షులుగా సంకర్నేని వెంకటేశ్వర్ రావ్, పెద్దోటి శ్రీనివాస్ గౌడ్, సహాయకార్యదర్శిగా గురుపాదం, పీఆర్‌ఓగా రఘుపతి ప్రభాకర్ రెడ్డి తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విద్యా, వైద్య, పర్యావరణ కార్యక్రమాలను ముఖ్యంగా గ్రామీణ ప్రాం తాలపై ప్రత్యేక దృష్టితో నిర్వహిస్తామని, డిస్ట్రిక్ట్ 320డి పరి ధిలో సంగారెడ్డి క్లబ్‌కు మంచి గుర్తింపు తెస్తామని నూత న కార్యవర్గం ప్రమాణం చేసింది. ఈ సమావేశంలో లయన్ పెద్దలు హన్మంత్ గౌడ్, అనంతరావ్ కులకర్ణి,వెంకన్న, రజనీ కాంత్, రాములుయాదవ్,శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణంలోని మంజీరానగర్‌లో ధన్వంతరి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సాయిపెట్ మోహన్ సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మామిళ్ల నాగభూషణం మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మాణిక్ ప్రభు నాయి, ఉపాధ్యక్షుడు వీరన్న నాయి, సభ్యులు సత్తన్న నాయి, ఆంజనేయులు నాయి, చీమలదరి శేఖర్, దుర్గేష్, సుభాష్, అంజయ్య, యూత్ అధ్యక్షుడు చరణ్, సత్యం, గోపాల్, యాదగిరి, రమేష్, చంద్రశేఖర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు రూ.18,000 చెల్లించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఆశా వర్కర్లకు రూ.18,000 ఫిక్స్‌డ్ వేతనాన్ని ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. ఆశా యూనియన్ జిల్లా కమిటీ సమావేశాన్ని స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. ఆశా వర్కర్స్ గత 19 ఏండ్ల నుంచి అనేక పనులు చేస్తూ.. అతి తక్కువ వేతనాన్ని తీసుకుంటున్నారన్నారు. వారిపై పని పెంచుతున్నారు తప్పా.. వేతనాల పెంచడం లేదని మండిపడ్డారు. వారికి రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనాన్ని ఇవ్వాలన్నారు. మెడికల్ డిపార్ట్మెంట్లో కీలకంగా విధులు నిర్వహించే ఆశా వర్కర్లపై ప్రభుత్వం చిన్నచూపు చూడడం సరికాదన్నారు. పేదలకు అనేక సేవలు అందిస్తున్న వారికి.. కనీస వేతనం లేదని, కనీస వేతనం రూ.26,000 చెల్లించాలన్నారు. ఆశా వర్కర్స్ అందరినీ రెగ్యులర్ చేయాలని, పని భారం తగ్గించి జాబ్ చాట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త ప్రభుత్వం వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని.. వేతనాలు పెరుగుతాయని ఆశా వర్కర్స్ కొండంత ఆశ పెట్టుకుంటే పని భారం పెంచుతున్నారు తప్ప వేతనాలు పెంచడం లేదన్నారు. ఆశ వర్కర్ వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని ఈనెల 10న జరిగే డిమాండ్స్ డేలో ప్రతీ ఆశా వర్కర్ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని రెగ్యులర్ చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని లేనిచో భవిష్యత్తులో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, నాయకులు ప్రశాంతి, గంగా, శశికళ, హైమావతి, లక్ష్మీ, సరోజ, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా సుజాత



నవతెలంగాణ-హత్నూర

కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా హత్నూర మండలం కొన్యాల గ్రామానికి చెందిన దానంపల్లి సుజాతను నియమిస్తూ ఆదివారం కాంగ్రెస్ నాయకులు నియామక పత్రం అందజేశారు. కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు, సునీతారావు, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని సుజాత అందుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తన నియామకానికి కృషిచేసిన పెద్దలకు.. సహకరించిన కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శేష సాయి రెడ్డి, నర్సాపూర్ మండల ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, హత్నూర మండల అధ్యక్షులు కర్రే కృష్ణ, నర్సాపూర్ మండలాధ్యక్షులు మల్లేశం, పల్పనూర్ సర్పంచ్ ఆంజనేయులు, మండల నాయకులు సత్యం, వెంకటేశం, సాధిక్ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, సందీప్, రాము, ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

మంజీరా ఎన్‌క్లేవ్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కంది



మంజీరా ఎన్‌క్లేవ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (కంది) నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా దుర్గయ్య, అతిమేల మానిక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కంది గ్రామ పంచాయతీ పరిధిలోని మంజీరా ఎంక్లేవ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశాన్ని ఆదివారం దుర్గయ్య అధ్యక్షతన నిర్వహించిన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం కాలనీల్లో నెలకొన్న సమస్యలు, కాలనీ అభివృద్ధి, కాలనీ వాసుల సంక్షేమం గురించి సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పైపులు వేసినా నీళ్లు రావడం లేదని, మిగిలిపోయిన సిసి రోడ్లకు,పార్కుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాల న్నారు. సీసీ రోడ్ల వెంట చెట్లు నాటాలని, కలుపు మొక్కలు తొలగించాలని దోమలు నివారణ తీసుకోవాలని పంచాయతీ అధికారులను కోరారు. కాలనీవాసులు ఐక్యంగా ఉండి కాలనీ అభివృద్ధికి సహకరించాలన్నారు. మంజీరా ఎన్‌క్లేవ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సలహాదారులుగా వెంకట్, ఉపాధ్యక్షులుగా డి భాస్కర్, శివకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆర్.నర్సింలు, ఎం.అడివయ్య, జాయింట్ సెక్రెటరీలుగా వి.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మునిపల్లి, కొండాపూర్

సదాశివపేట సబ్‌స్టేషన్ పరిధిలో గల 132/33కెవికి సంబంధించి అన్ని ఫీడర్స్‌ల మరమ్మతులు జరుగుతున్నందున మునిపల్లి, కొండాపూర్ మండలాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మునిపల్లి ఏఈ ప్రశాంత్, కొండాపూర్ విద్యుత్ అధికారులు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని కోరారు.



రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్ సొసైటీలో పరిధిలో గల రైతుల నుంచి 'రైతు భరోసా' పై ఆదివారం హద్నూర్ రైతు వేదికలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు నర్సారెడ్డి, వసంత్, మల్లన్న, గుండారెడ్డి, అభిప్రాయాలు తెలియజేస్తూ.. బీడు భూములు, గుట్టలు, ఫామ్‌హౌస్‌లు, పెద్ద భూస్వాములకు, అక్రమ లేవట్లున్న భూములకు, ఇతర రాష్ట్రాల రైతులకు రైతు భరోసా ఇవ్వొద్దని అభిప్రాయం చెప్పారు. సాగు చేసే 10 ఎకరాలు వరకు మాత్రమే ఇవ్వాలని సూచించారు. మీటింగ్ అనంతరం సొసైటీ చైర్మన్ జగనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను, మండల ఏవోను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏవో లావణ్య, సొసైటీ చైర్మన్ జగనాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్, మెటల్‌కుంట తిరుపతిరెడ్డి, డీసీసీబీ జిల్లా అధికారి శ్రీధర్, కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాస్, డీసీసీబీ అధికారులు ప్రసాద్, నవీన్, సొసైటీ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్, బలవంత్ రెడ్డి, విటల్, నరేష్, వెంకటేష్, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఆవు మృతి



నవతెలంగాణ-కౌడిపల్లి

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని నాగ్సన్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం నాగ్సన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ అల్మాయపేట ఎల్లం గ్రామ శివారులో ఆవు మేస్తూ మేస్తూ సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారం దగ్గరకు వెళ్లిది. ట్రాన్స్ఫార్మర్ వద్ద వర్త్ వైరు తగలడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అల్మాయపేట ఎల్లం మాట్లాడుతూ, మా ఆవిడని కారణం పూర్తిగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమేనని ఆయన తెలిపారు. ఎన్నిసార్లు ట్రాన్స్ఫార్మర్ వద్ద లూస్ వైరింగ్ ఉందని చెప్పిన అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. సాధారణ సర్వసభ సమావేశంలో కూడా గ్రామాలలో లూస్ వైరింగ్ ఉంటే త్వరగా చేయాలని ప్రభుత్వాలు ఆదేశించిన అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం వల్లనే ఆవు మృతి చెందిందని తెలిపారు. ఇప్పటికైనా స్పందించి ట్రాన్స్ఫార్మర్ వద్ద వర్త్ సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. ఇలాంటి సమస్యలతో ప్రాణానికి కూడా జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఏ ఈ కి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోకపోవడం వల్లనే ఇలా జరిగిందని తెలిపారు.

బాధితునికి మొబైల్ అప్పగింత



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన రెడ్డి స్వామి తన రియల్ మీ 7 మొబైల్ ఫోన్ మూడు నెలల క్రితం గ్రామంలో పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో నిజాంపేట్ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సిఈఐఆర్‌జిఓవిఎన్ వెబ్సైట్ ద్వారా ఫోన్ ట్రాప్ చేసి పోగొట్టుకున్న మొబైల్‌ను బాధితునికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మొబైల్ పోగొట్టుకున్న బాధితులు పోలీస్ స్టేషన్ ఆశ్రయించాలన్నారు. పోలీస్ స్టేషన్ ఆశ్రయించినట్లయితే డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సి ఈఐఆర్, ద్వారా లో మొబైల్ ట్రాప్ చేసినట్లయితే పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి పొందవచ్చు అన్నారు.

రాజేశ్వర్ రెడ్డికి అరుదైన పురస్కారం



నవతెలంగాణ-సిద్ధిపేట అర్బన్

సిద్దిపేట ప్రముఖ జ్యోతిష్యుడు డాక్టర్ కలకుంట్ల రాజేశ్వర్ రెడ్డికి అరుదైన పురస్కారం లభించింది. తమిళనాడులోని విల్లిపురంలో ఆదివారం జాతీయ హిందూ దేవాలయాలు పరిరక్షణ, ఆధ్యాత్మిక జ్యోతిష్య సంస్థ వారు మొదటి జ్యోతిష్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిద్దిపేటకు చెందిన రాజేశ్వర్ రెడ్డి జ్యోతిష్య రంగంలో తాను చేసిన సేవలను గుర్తించి " జ్యోతిష్య భూషణ " బిరుదు తో సత్కరించారు. ఈ సందర్భంగా తమిళనాడులోని కొంతమంది ప్రముఖ జ్యోతిష్యులు రాజేశ్వర్ రెడ్డి అభినందించారు.

అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి

మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో మంజూరై నిర్మాణం జరిగిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మండలాలలో ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల పదవీ కాలం జులై 4వ తేదీతో ముగుస్తున్నందున చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించా లన్నారు. .బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. హుస్నాబాద్ శాసనసభ్యులు, రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి ప్రజా ప్రయోజనార్థం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ డిమాండ్ చేశారు.

నేటీ నుంచి అమల్లోకి కొత్తచట్టాలు

సీపీ. డాక్టర్ బీ. అనురాధ



నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్:

నేటి నుంచి భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు అమలులోకి రానున్నట్లు సీపీ. డాక్టర్ బి. అనురాధ తెలిపారు. ఈ చట్టాల ద్వారా కేసుల దర్యాప్తులో వేగం, బాధితులకు సత్వర న్యాయం లభిస్తాయన్నారు. నూతన చట్టాలపై పోలీస్ అధికారులకు సిబ్బందికి నెల రోజులపాటు నూతన చట్టాలపై పూర్తి అవగాహన కోసం సీఐలు కమలాకర్, శ్రీధర్, ముత్యం రాజు, జానకిరామ్ రెడ్డి, ఎస్ఐలు నరేందర్ రెడ్డి, అపూర్వరెడ్డి, చంద్రమోహన్, మధుకర్ రెడ్డిలు పోలీస్ సిబ్బందికి, అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింద న్నారు. నూతన చట్టాల నిర్వహణతోపాటు, విచారణ లో పాటించవలసిన నూతన విధానాలపై పోలిసు అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

పేద ప్రజల ఆశాజ్యోతి కాంగెగ్రెస్ పార్టీ

మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్ వ్యవసాయ క్షేత్రంలో గజ్వేల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ అని సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు మంచి రోజులు రాబోతున్నాయి అని అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నారని భవిష్యత్తులో మరిన్ని హామీలను అమలు చేస్తారని ఆయన చెప్పారు. దేశంలో బీజేపీ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రజాపాలనగా కొనసాగుతుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి

డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-వర్గల్

రాష్ట్రంలో రైతు సంక్షేమ సర్కారు కొలువు దీరగా రూ. రెండు లక్షల పంట రుణమాఫీతో సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతిగా నిలుస్తున్నట్లు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు చిట్టి దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన పంట రుణమాఫీ చారిత్రాత్మకంగా నిలుస్తుందని, దేశంలోనే అద్భుత పథకంగా చోటు దక్కించుకుందని స్పష్టం చేశారు. మెదక్ డీసీసీబీ ద్వారా రూ. 451 కోట్లు రుణమాఫీ కానుండగా, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని 57585 మంది రైతులకు ప్రయోజనం దక్కుతుందని తెలిపారు. ఆగస్టులోగానే రైతులకు పంట రుణమాఫీ వర్తింపజేస్తుండగా, లబ్ధి పొందిన రైతులకు రూ.450 కోట్ల రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

చిన్న నిజాంపేట రోడ్డును బీటీ రోడ్డుగా వేయాలి

- మండల కేంద్రం నుంచి కేవలం 7 కిలో మీటర్లు మాత్రమే
- అధికారులు వెంటనే స్పందించి బీటీ రోడ్డు వేయాలి

నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సభలలో తెలపడం జరిగింది. ప్రధానమంత్రి సడక్ యోజన పథకంలో రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రం నుంచి సిద్దిపేట జిల్లా భూంపల్లి మండల పరిధిలోని చిన్న నిజాంపేట గ్రామానికి వెళ్లాలంటే అనేక ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం నుంచి కేవలం 7 కిలోమీటర్లు మాత్రమే అని, ఈ రోడ్డు బీటీ రోడ్డుగా మార్చినట్లయితే చిన్న నిజాంపేట, రామేశ్వరం పల్లి, గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ గ్రామాల ప్రజల బ్యాంకు ఖాతాలు నిజాంపేట మండల కేంద్రంలోని మంజీరా గ్రామీణ బ్యాంకులో ఉన్నాయని నిజాంపేట మండల కేంద్రానికి రావాలంటే అనేక ఇబ్బందులకు గురవుతున్నామంటున్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వాలకు, అధికారులకు, విన్నవించుకున్నప్పటికీ ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నిజాంపేట మండల కేంద్రం నుంచి చిన్న నిజాంపేటకు బీటీ రోడ్డు వేసేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



వెంటనే చిన్న నిజాంపేట రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలి

జెట్టి రమేష్ , నిజాంపేట వాసి



మండల కేంద్రం నుంచి చిన్న నిజాంపేట గ్రామానికి వెళ్లాలంటే ఎంతో ఇబ్బందులకు గురవుతున్నామని, బోర్ బావులకడికి వెళ్లాలన్న వర్షం పడితే నడవలేని పరిస్థితిఅని చాలా సంవత్సరాల నుంచి అనేక అవస్థలు పడుతున్నామని అధికారులు ప్రభుత్వము స్పందించి వెంటనే చిన్న నిజాంపేట రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలి అని కోరుచున్నాను.

బీటీ రోడ్డు వేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

కుమ్మరి కరుణాకర్ నిజాంపేట వాసి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం జరిగింది. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద నిజాంపేట మండల కేంద్రం నుంచి చిన్న నిజాంపేట వరకు బీటీ రోడ్డు వేయాలని కోరుచున్నాను. వర్షాలు పడితే కాళీ నడకన కూడా వెళ్లలేని పరిస్థితిని బోరు బావుల వద్దకు వెళ్లాలంటే రైతులకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని కనుక వెంటనే ప్రభుత్వం స్పందించి చిన్న నిజాంపేట్ రోడ్డును బీటి రోడ్డుగా మార్చాలని వేడుకుంటున్నాను.

ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న డీఈవో



నవతెలంగాణ-తూప్రాన్

ప్రైవేట్ స్కూల్‌లకు వత్తాసు పలుకుతున్న మెదక్ డీఈవో తూప్రాన్‌లోని చైతన్య , బ్రిలియంట్, గీత స్కూళ్ళ పై చర్యలు తీసుకోనీ ఎంఈఓ బుచ్చానాయక్ పుట్టగొడుగుల పెరిగిపోతున్న ప్రైవేట్ స్కూళ్ల అధిక ఫీజు వసూల్లో జిల్లాలోనే తూప్రాన్‌కు మొదటి స్థానం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ చైతన్య బ్రిలియంట్, గీత స్కూళ్ల అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నా, కనీసం జిల్లా విద్యా శాఖ అధికారి రాధాకిషన్ నిమ్మకు నీరెత్తినట్లుగా, విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారన్నారు. తూప్రాన్ మండలంలో అనుమతి లేకుండా ప్రైవేట్ స్కూళ్ల పుట్టగొడుగుల పెరిగిపోతున్నాయని, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్ అన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా విద్యాశాఖ జిల్లా అధికారి, మండల అధికారులు ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. మండల కేంద్రంలో చైతన్య టెక్నో స్కూల్ యజమాన్యం పర్మిషన్ తీసుకోకుండాపై అంతస్తులు నిర్మిస్తున్నారని, మే నెలలోనే బుక్స్ అందజేయడం జరిగిందని, ఇంత జరుగుతున్న కనీసం ఒక మండల అధికారి మండల కేంద్రంలో పర్యవేక్షణ చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఉన్న ప్రైవేట్ స్కూల్‌లపై ఫీజుల నియంత్రణ చేయాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలన్నారు. అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాలలు వెలుస్తున్నా జిల్లా అధికారి డబ్బులకు వత్తాసు పలుకుతున్నారన్నారు. ఇకనైనా డీఈవో తమ పనితీరు మార్చుకొని జిల్లాలో పర్యవేక్షణ చేయాలని లేని పక్షంలోఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈఓ ఆఫీస్ ముట్టడి చేపడుతామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జగన్, కార్తీక్, మండల నాయకులు రమేష్, పోచయ్య ,రాజు పాల్గొన్నారు.

కార్మికుల కోర్కెల దినాన్ని జయప్రదం చేయాలి



- సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎ.మల్లేశం

నవతెలంగాణ-మెదక్ టౌన్

కేంద్ర బీజేపీ విధానాలను నివారించి, కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం దేశ వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని రాష్ట్ర సీఐటీయు నాయకులు మల్లేశం అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా గత పదేళ్ళుగా సాగించిన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందన్నారు. ఆదివారం స్థానిక కెవల్ కిషన్ భవనంలో ఏర్పాటు చేసిన సీఐటీయూ మెదక్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో గెలిచిన ఎంపీలు పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేయకముందే మతోన్మాదం, కార్పొరేట్ శక్తులకు లాభాలు ఒడిసి పెట్టేందుకు రంగంలోకి దిగారని గుర్తు చేశారు. నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను లీజుకివ్వడం, అమ్మివేయడం, ప్రైవేటీకరణ చేయడంలోనే కనిపిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మంచిర్యాల జిల్లాలో బొగ్గు బ్లాకును కేంద్ర ప్రభుత్వం బహిరంగ వేలం వేయడమే నిదర్శనమన్నారు. దుర్మార్గంగా కార్మికులను బలిపశువులు చేస్తూ లేబర్ కోడ్‌లను అమలు చేస్తాం అన్నడమే నిదర్శమన్నారు. కనీస వేతనం రూ.26000లు అమలు, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్ చెల్లింపు, ఓపిఎస్ రద్దు, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తింపు వంటి అంశాలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 6 నెలలు గడిచినా కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడం, కార్మికుల సమ్యలపై కనీసం స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర విధానాలకు అనుగుణంగా 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో పనిచేస్తున్న కార్మికులకు కొత్త జీఓలను విడుదల చేసిందని, జీఓలో కనీసం ఒక పైసా కూడా వేతనం పెందలేదని మండిపడ్డారు. కేంద్ర బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలంటే పోరాటాలను తీవ్రతరం చేయడం తప్ప మరో మార్గం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, వారు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే కార్మికుల కోర్కెలు దినం జులై 10న జరిగే ధర్నాల్లో జిల్లా కార్మికవర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బస్వరాజు, కోశాధికారి కె.నర్సమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, సహాయ కార్యదర్శి బలమని, నాయకులు దాసు, ప్రవీణ్, శ్రీనాథ్, ముత్యం రాజు, సావిత్రి, యశోద, మంగా, వెంకట్, మహేందర్ పాల్గొన్నారు.

నిజాంపేటలో వేస్టేజ్ కంపెనీ ప్రారంభం

నవతెలంగాణ-నిజాంపేట్



మండల కేంద్రంలో నేడు న్యాచురల్ ప్రోడక్ట్ కలిగిన వేస్టేజ్ కంపెనీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, డియుసిడి లీలవర్ణ, డాక్టర్ శౌర్యల ఆధ్వర్యంలో వేస్టేజ్ కంపెనీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో వేస్టేజ్ స్టోర్ ప్రారంభించడం జరిగిందన్నారు. వేస్టేజ్ స్టోర్‌లో న్యాచురల్ హెూం నీడ్స్, ఆర్గానిక్ ఎరువులు, హెల్త్ సప్లమెంట్‌కు సంబంధించిన వస్తువులు ఉన్నాయని వీటిని వాడుకోవడం వాళ్ళ ఆరోగ్యంతో పాటు ఆదాయం కూడా సమకూర్చుకోవచ్చాన్నారు. నిరుద్యోగ యువతకు వెస్టేజ్ సంస్థ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియం చేసుకోవాలని ఆరోగ్యమంతమైన జీవితానికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో డైమండ్ డైరెక్టర్ కోటేశ్వరరావు, స్టార్ డైరెక్టర్ రాములు, గోల్డ్ డైరెక్టర్ ప్రభాకర్, సిల్వర్ డైరెక్టర్‌లు నాజాం నాయక్, రవి, రమేష్, సిద్ధ రాములు, సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, మైనుద్దీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం రాయితీలు ఇస్తే కో ఆపరేటివ్ ద్వారా పంపిణీ చేస్తాం

- టేక్మాల్ పి ఎస్ ఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి

నవతెలంగాణ-టేక్మాల్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కౌలు రైతులకు భరోసా కార్యక్రమాన్ని ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి రాయితీని కౌలు రైతులకు అందేలా చూస్తామని పిఎసిఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఫేక్ మాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆదరణంలో ఏర్పాటు చేసిన కౌలు రైతుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి రాయితీలు ప్రకటించలేదన్నారు. రాయితీలు ప్రకటిస్తే నేరుగా రైతుల ఖాతాలలోనే జమ చేస్తామని ఆయన చెప్పారు. రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రైతులు దిగాలు పడాల్సిన అవసరం లేదని ఆయన ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, సీఈఓ వేణుగోపాల్, పెయింట్ సెక్రెటరీ సాయిలు, సిబ్బందిలు ఉన్నారు.

ఏకలవ్య ఎరుకల సంఘం ఎన్నికలు ప్రశాంతం

నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్



సిద్దిపేట ఏకలవ్య ఎరుకల సంఘం ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు ఎన్నికల నిర్వహణ అధికారి కెమ్మసారం రాజేశ్వర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఏకలవ్య కమ్యూనిటీ భవన్‌లో పోలింగ్ అధికారి ఎన్.డాకయ్య, ఎన్నికల నిర్వహణ అధికారి కె.రాజేశ్వర్ ఆధ్వర్యంలో సిద్దిపేట ఏకలవ్య ఎరుకల సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ అధికారి మాట్లాడుతూ సిద్దిపేట ఏకలవ్య ఎరుకల సంఘం ఎన్నికలలో అధ్యక్షుల పదవికి, ముగ్గురు పోటీ చేయగా ప్రధాన కార్యదర్శి పదవులకు ఇద్దరు పోటీపడ్డారన్నారు. ఆదివారం నిర్వహించిన ఎన్నికలలో కెమ్మసారం అశోక్‌కు 50 ఓట్లు, కెమ్మసారం రాజేష్ కన్నాకు 89 ఓట్లు, కెమ్మసారం నగేష్‌కు 06 ఓట్లు దక్కించుకోగా నోటాకు 01, చెల్లని ఓటు 01, చొప్పున ఓట్లు పడ్డాయి అన్నారు. కెమ్మసారం అశోక్ పై 39 ఓట్ల మెజారిటీతో అధ్యక్ష పదవిని కెమ్మసారం రాజేష్ ఖన్నా చేజిక్కించుకున్నట్లు తెలిపారు. అలాగే ప్రధాన కార్యదర్శి పదవులకు కెమ్మసారం నాగరాజుకు 111, కెమ్మసారం రమేష్ 33 ఓట్లు దక్కించుకోగా చెల్లని ఓటు 01 పడ్డట్లు తెలిపారు. కెమ్మసారం రమేష్ పై కెమ్మసారం నాగరాజు 78 ఓట్ల మెజారిటీతో ప్రధాన కార్యదర్శి పదవిని చేజిక్కించుకున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన సంఘ సభ్యులకు, పోటీలో నిల్చున్న అభ్యర్థులకు , అలాగే సంఘ పెద్దలకు, యూత్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎంపీ నిధులతో జనగామ అభివృద్ధికి కృషి చేస్తా

- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

నవ తెలంగాణ- కొమురవెల్లి



ఎంపీ నిధులతో జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డితో కలిసి కొమరవెల్లి మల్లన్న దర్శించుకొని పట్నాలు వేసి మొక్కలు చెల్లించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులను సాధిస్తామని చెప్పారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న 16 మున్సిపాలిటీలలో తాగునీరు డ్రైనేజీ సమస్యలతో సంబంధిత కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ కట్టర్‌తో చర్చించినట్లు తెలిపారు. మల్లన్న ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామన్నారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. జనగామ ప్రాంత ప్రజలకు అన్యాయం చేస్తూ మాజీ మంత్రి హరీష్‌రావు తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి సిద్దిపేటకు నీటిని తరలించాలని మండిపడ్డారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని హామీ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ చేపడుతున్నామని హరీష్‌రావు సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామాకు సిద్ధం కావాలన్నారు. మల్లన్న ఆలయంలో అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతామని ఉద్యోగులను హెచ్చరించారు. ఇటీవల ఉద్యోగులు పరస్పర దాడులు చేసుకోవడం తన దృష్టికి వచ్చిందని వెంటనే వారిని సస్పెండ్ చేయాలని ఆలయ ఈవోను ఆదేశించినట్లు చెప్పారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొమ్మూరి రాకేష్ రెడ్డి, మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, కొమ్ము రవి, లింగంపల్లి శ్రీనివాస్, జంగని రవి, వల్లాద్రి అంజిరెడ్డి, పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

హలో మాదిగ ఛలో రవీంద్ర భారతి



నవ తెలంగాణ - సిద్దిపేట

హలో మాదిగ జులై 7వ తేదీన ఛలో రవీంద్ర భారతి సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా కమిటీ అధ్యక్షులు లింగాల కృష్ణ మాదిగ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో దండోరా రజితోత్సవాల కరపత్రం ఆదివారం పాత బస్టాండ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి గుర్రాల శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు కరపత్రం ఆవిష్కరించామని, హలో మాదిగ ఛలో హైదరాబాద్‌కు ప్రతి గ్రామం నుంచి స్వచ్ఛందంగా మాదిగ దండోరా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, మహిళలు, యువకులు, ఉద్యోగులు, కవులు, రచయితలు, మేధావులు, కళాకారులు, ఉప కులాలు సింధు, డక్కలి, మాస్టి, మోచి, సంగం బేడ బుడగ జంగాల వారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దండోరా 30 ఏళ్ల రజితోత్సవాలకు తరలి రావాలని కోరారు. రవీంద్ర భారతి లో జరిగే మాదిగ మృత వీరులను వారి కుటుంబాలను ఘనంగా సన్మానించుకోవడం, సత్కరించుకోవడం, జైలులో జీవితం అనుభవించిన వారిని నాయకత్వాన్ని అభినందిస్తాం , మెమెంటో, శాలువాతో సత్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా కుప్పియల జాన్ వెస్లీ మాదిగ, తెలంగాణ సామాజిక ఉద్యమ వేదిక నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల భూపాల్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి సిద్ధిని రాజ మల్లయ్య మాదిగ, రాష్ట్ర సహాయ కార్యదర్శి బొంబాయి వెంకన్న మాదిగ, జిల్లా అధ్యక్షులు లింగాల కృష్ణ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు జంగపల్లి సాయిలు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ ప్రశాంత్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి లింగాల స్వామి మాదిగ, సిద్దిపేట పట్టణ నాయకులు హౌసింగ్ బోర్డ్ ఇంచార్జ్ గజపాక ఎల్లన్న మాదిగ, 14వ వార్డు ఇంచార్జ్ ముత్యాల దానియేలు మాదిగ, అక్బర్పేట్ భూంపల్లి మండల అధ్యక్షుడు కాకి యాదగిరి మాదిగ, నాయకులు కోలపూరి చందు మాదిగ , మల్యాల రామన్న మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం.

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామానికి చెందిన రావుల రజనికాంత్ రెడ్డి ఎస్‌బీఐ బ్యాంక్ యందు జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించాడు. అదివారం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఒంటేల సంపత్ రెడ్డి, జంగిడి సంజీవరెడ్డి, రావుల గోవర్ధన్‌రెడ్డి, కొండా మల్లారెడ్డి, మెరుగు కనకయ్య, గణేశ్‌రెడ్డి, మెండె తిరుపతి, రావుల రంగారెడ్డి, రజనికాంత్ రెడ్డిని తన గృహం వద్ద శాలువా కప్పి సన్మానించారు.

ఎంపీని సన్మానించిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-చేర్యాల

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తొలిసారి చేర్యాలకు ఆదివారం రావడంతో కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నివాసంలో సీపీఐ(ఎం) నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం గత కొన్ని సంవత్సరాలుగా అనేక పోరాటాలు నిర్వహించామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ అంశాన్ని నీరుగార్చి చేర్యాల ప్రాంత ప్రజలకు తీరని మోసం చేసిందని, కాంగ్రెస్ హయాంలోనైనా చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని సీపీఐ(ఎం) నాయకులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. సన్మానించిన వారిలో సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్,నాయకులు ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, ఎగుర్ల ఎల్లయ్య, నంగి కనకయ్య, తదితరులు ఉన్నారు.

భక్తిరత్న జాతీయ పురస్కారం అందుకున్న రామరాజు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణానికి చెందిన అపర రామ భక్తుడు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు ఆదివారం కరీంనగర్‌లో తెలుగు వెలుగు జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ వారు భక్తిరత్న మహానంది జాతీయ పురస్కారాన్ని సన్మాన పత్రాన్ని అందజేసి ఘనంగా ప్రముఖులు సన్మానించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్ర నుంచి ప్రతిభావంతులకు అందజేసినట్లు రామరాజు తెలిపారు. తెలంగాణ ప్రాంతం నుంచి భక్తి రంగం విశేష సేవలు అందించి ప్రతి రోజు లక్షల మందికి భక్తులచే గత 25 సంవత్సరాల నుంచి 400 కోట్ల లిఖిత రామ నామాలను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. 1000 కోట్లకు శ్రీకారం చుట్టడం ఆయన ఆధ్యాత్మి, కృషి, పట్టుదలను గ్రహించి భక్తిరత్న మహానంది జాతీయ పురస్కారాన్ని అందించినట్లు ఆయన చెప్పారు.

ఇసుక వేలం పాట

నవతెలంగాణ-నంగునూరు

ఈ నెల 2వ తేదీన ఇసుక వేలం పాట నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జి.సరిత, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం తెలియజేశారు. నంగునూరు గ్రామ పంచాయతీ పరిధిలో కొందరు వ్యక్తులు అక్కెనపల్లి పెద్దవాగు పరిసర ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేసి డంప్ చేయగా రాజగోపాల్ పేట ఎస్సై భాస్కర్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అట్టి ఇసుకను స్వాధీనం చేసుకోవాలని తహశీల్దార్‌ను కోరారు. దాదాపు 190 ట్రిప్పుల ఇసుకను 19 మంది వ్యక్తుల నుంచి స్వాధీనం చేసుకుని వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు 50 శాతం చెల్లించాలని పేర్కొన్నారు. 2వ తేదీన ఉదయం 11.00లకు వేలం పాట నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఎంపీటీసీ,పంచాయతీ కార్యదర్శిలకు వీడ్కోలు

శాలువ కప్పి ఘనంగా సన్మానించిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-బెజ్జంకి



ఎన్నో యేళ్లుగా అయా గ్రామాల ప్రజలకు పంచాయతీ కార్యర్శిగా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన జాగిరి శ్రీనివాస్, ఐదేళ్లుగా ఎంపీటీసీగా పని చేసిన నల్లగొండ లక్ష్మి దంపతులకు గ్రామ ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు.ఆదివారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామ పంచాయతీ కార్యలయంలో పదవీ విరమణ పొందిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,ఎంపీటీసీ నల్లగొండ లక్ష్మి దంపతులను మాజీ సర్పంచ్ బోయినిపల్లి నర్సింగరావు శాలువ కప్పి సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు.మాజీ వార్డ్ సభ్యులు,పలువురు గ్రామస్తులు హజరయ్యారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులుగా మల్లేశం

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులుగా మల్లేశం గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం లయన్ మల్లేశంగౌడ్ మాట్లాడుతూ, నా మీద నమ్మకంతో లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షులుగా పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నా వంతు సేవ చేస్తానని, సేవకు ప్రతి రూపం లయన్స్ క్లబ్ అని అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన కార్యక్రమాలను కొనసాగిస్తూ, నిరుపేదలకు అండగా ఉంటామన్నారు. విద్యార్థులకు, క్రీడాకారులకు బాసటగా నిలుస్తూ, హెల్త్ క్యాంపులు, అల్పాహార పంపిణీ, అన్నదాన, కార్యక్రమాలతో పాటు పాఠశాలలో, కాలేజీలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు, మొక్కలు నాటే కార్యక్రమాలు ఇంకా మరెన్నో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి

నారాయణ సేవలు మరువలేనివి

నవ తెలంగాణ మిరుదొడ్డి



ఉద్యోగ జీవితంలో ప్రతి ఒక్కరికి బదిలీలు, విరమణలు తప్పవని ఎంపీపీ సాయిలు, జెడ్పీటీసీ లక్ష్మీ లింగం ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఎంఈఓ ప్రభుదాస్‌లన్నారు. మిరుదొడ్డి మండల పరిషత్ కార్యాలయంలో సూపరిండెంట్‌గా పనిచేస్తున్న నారాయణ నేడు ఉద్యోగ విరమణ పొందారు. ఉద్యోగ విరమణ తీసుకున్న నారాయణ దంపతులను ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అందరితో కలుపుగోలువుగా ఉండడంతోపాటు కార్యాలయంలో నిబద్ధతతో పనిచేసిన ఉద్యోగి నారాయణ అని కొనియాడారు. అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రతిరోజు మండల అభివృద్ధి కోసం ప్రజల కోసం పనిచేసే నారాయణ సేవలు మిరుదొడ్డి మండలంలో మరువలేనివి అన్నారు. ఉద్యోగ వృత్తిలో కాకుండా మానవృత్వంతో పని చేస్తూ ప్రజల మనసులో చొచ్చుకుపోయిన వ్యక్తి నారాయణ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సుఖారి నర్సింలు లక్ష్మి మల్లయ్య చిరంజీవి శ్రీనివాస్ కో ఆప్షన్ హైమద్ పంచాయతీ కార్యదర్శులు, ఎండీ పహీం, రవీందర్, రవి, నర్సింలు, మమత అశోక్ అధికారులు,ప్రజా ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటిన కానిస్టేబుల్

నవతెలంగాణ-బెజ్జంకి



సిద్దిపేట పట్టణానికి చెందిన మహిళ స్థానిక ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా బీ పాజిటివ్ రక్తం అవసరమైంది.పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న బెజ్జంకి కానిస్టేబుల్ యాదగిరి వెంటనే స్పందించి ఆదివారం స్థానిక మిత్ర బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు.రక్తదానం చేసి మానవత్వం చాటిన కానిస్టెబుల్ యాదగిరికి బాధిత మహిళ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కానిస్టెబుల్ యాదగిరికి అభినందనలు..అత్యవసర సమయంలో రక్తదానం చేసి మానవత్వాన్ని చాటిన కానిస్టెబుల్ యాదగిరికి ఎస్ఐ క్రిష్టారెడ్డి, ఏఎస్ఐ శంకర్‌రావు, హెడ్ కానిస్టెబుల్స్ ఏల్లయ్య గౌడ్, కనకయ్య, సిబ్బంది అభినందనలు తెలిపారు.

మల్లన్న స్వామికి అడిషనల్ డీసీపీ ప్రత్యేక పూజలు




నవతెలంగాణ - కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఆదివారం సిద్దిపేట అడిషనల్ డీసీపీ ఎస్ మల్లారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చెల్లించుకున్నారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

హెడ్ కానిస్టేబుల్ మృతి

- సంతాపం వ్యక్తం చేసిన సీపీ. డాక్టర్ బి. అనురాధ

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్:



సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కుచన్ పల్లి యాదగిరి(52) శనివారం అర్ధరాత్రి హార్ట్ ఎటాక్ తో మరణించారు. ఆయన మృతి విషయం తెలుకున్న సిద్దిపేట సీపీ. డాక్టర్ బీ. అనురాధ వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి సంతాపం వ్యక్తం చేసారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామానికి చెందిన ఆయనకు శనివారం రాత్రి 11.30 సమయంలో డ్యూటీలో ఉన్న ఆయనకు హార్ట్ ఎటాక్ రావడంతో త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్, ఎస్ఐ భాస్కర్‌లు హుటాహుటిన సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా, అక్కడ డాక్టర్ పరిశీలించి చనిపోయినట్లుగా నిర్ధారించారు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు, సంతానం ఉన్నారు. ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు, సిద్దిపేట ఏసీపీ మధు, సీఐ విద్యాసాగర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, త్రీ టౌన్ ఎస్ఐ విజయ్ భాస్కర్, ఆర్ఎస్ఐ సాయి చరణ్, పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి లు అంత్యక్రియలకు హాజరై, ప్రభుత్వం తరపున రూ.20 వేలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రికి అధునాతన సాంకేతికత అంబులెన్స్

- జిల్లా కలెక్టర్ మిక్కిలేని మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట

జిల్లా సమీకృత కాలెక్టర్ కార్యాలయం ముందు ఆవరణలో శనివారం రాత్రి ఐసీఐసీఐ బ్యాంకు, ఐసీఐసీఐ ఫౌండేషన్, ఐసీఐసీఐ గ్రూప్ యొక్క సీఎస్ఆర్ విభాగం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)కి అత్యధిక వైద్య పరికరాలతో అధునాతన సాంకేతికత కలిగి 42 లక్షల విలువ గలిగిన ఏఎల్ఎస్ అంబులెన్స్‌ని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి చేతుల మీదుగా జీజీహెచ్ ఆసుపత్రికి అందించారు. ఈ అంబులెన్స్‌లో ఐసీయూకి సంబంధించి ప్రతి సదుపాయంతో కూడినది తయారు చేయడం జరిగిందని బ్యాంక్ అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. సేవా దృక్పథంతో అంబులెన్సులు అందించిన ఐసీఐసీఐ ఫౌండేషన్ వారికి, గ్రూపు యాజమాన్యానికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్, జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్, ఐసీఐసీఐ బ్యాంక్ జోనల్ హెడ్ శ్రీనివాస్, రీజినల్ హెడ్ ఎండీ. సర్వర్, బ్రాంచ్ మేనేజర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పూలే, అంబేద్కర్ జీవిత చరిత్రలను ప్రభుత్వ పాఠ్య పుస్తకాలలో ప్రచురించాలి

నవతెలంగాణ-గజ్వేల్



ప్రతి ఆదివారం అంబేద్కర్‌కి జ్ఞానమల కార్యక్రమంలో సందర్భంగా గజ్వేల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసిన ఘనంగా నివాళులు అర్పించారు. ప్రతి ఆదివారం అంబేద్కర్కి జ్ఞానమాల కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇందులో భాగంగానే అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అటుకురి రాములు, ప్రధానకార్యదర్శి మాస్కూరి కిష్టయ్య మాట్లాడుతూ ప్రతి భారతీయుడు సగర్వంగా గర్వపడుతున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితమే అని, ప్రతి పేదవాడికి చదువు ప్రతి పౌరునికి సమాన హక్కులు పనికి సరిపడా సమాన వేతనం అందుతుందన్నారు. పుట్టిన ప్రతి బిడ్డ నుంచి వారు చనిపోయే వరకూ హక్కులను వ్రాసినా మహను బావుడు అంబేద్కర్ అని వెనుక బడిన కులాలకు మొదటగా చదువు నేర్పిన గురువు జ్యోతిరావు పూలే , వీరు వారి జీవితాలను ప్రతి భారతీయుడుకి వెలుగునిస్తూ వారు కరిగిపోతున్న కొవొత్తిల వారి జీవితాలను త్యాగం చేశారు. అందుకు ప్రభుత్వము వారి జీవిత చరిత్రను ప్రభుత్వ పాఠ్య పుస్తకాలలో ప్రచురించాలని అని వారు కోరారు. కార్యక్రమములో అంబేద్కర్ సంఘము నాయకులు మన్నె కృష్ణ గారు, బొల్లారం ఎల్లయ్య, పంబాల సత్యనారాయణ, నంగునూరి సత్యనారాయణ, నాగయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా అప్పన్న అస్తమిత్ర బృందం

నవతెలంగాణ-గజ్వేల్



పేదలకు అండగా అప్పన్న హస్త మిత్ర బృందం ఉంటుందని అధ్యక్షులు పాసికంటి బాలచంద్రం అన్నారు. ఆదివారం 91వ సాయాన్ని గజ్వేల్ మండలం బిలాల్పూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఫకీర్ బాబాకు, రూ.20వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కనీసం ఫకీర్ బాబాకు ఉండేందుకు ఇల్లు కూడా లేదని ఆయన ఆవేదన చెందారు. అనారోగ్యంతో బాధపడుతూ జీవిస్తున్నట్లు చెప్పారు. కుటుంబ పోషణ భారమవుతుందన్నారు. ఉండటానికి ఇల్లు లేదు, ఎటువంటి భూములు లేవు గ్రామ పెద్దల సహకారంతో రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకుని తల్లి కూలీ మీద ఆధారపడి జీవిస్తున్నట్టు ఆయన చెప్పారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి ఫకీర్ బాబా కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో అప్పన్న హస్తం మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

బురదలో వాహన ప్రయాణికులు

- గ్రామాలకు వెళ్ళేందుకు రోడ్డు బాగు చేయాలి

నవతెలంగాణ -నంగునూరు

మెదక్‌టు ఎల్కతుర్తి జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా సాగుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు.సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని ముండ్రాయి, రాజగోపాల్‌పేట, పాలమాకుల, రాంపూర్ క్రాసింగ్, బద్దిపడగ గ్రామాల నుంచి జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా సాగుతున్నాయని ఆయా గ్రామాల ప్రయాణికులు, గ్రామస్తులు తెలిపారు.జాతీయ రహదారి నుంచి ఆయా గ్రామాల వెళ్ళేందుకు సర్వీస్ రోడ్డులు వాన చినుకులు పడితే బురద మయమవుతోంది. దీంతో వాహనాలు బురదలో పడిపోతున్నారు.నంగునూరు మండలం రాంపూర్ క్రాసింగ్ వద్ద వాననీటితో నిండిపోయింది.దీంతో వాహనాలు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.గుంతను పూడ్చాలని ప్రయాణికులు తెలియజేశారు.





మౌలిక వసతులు కోసం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆదివారం పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీ. సురేష్, ఏ. రాంమల్లయ్య మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులు శానిటేషన్, మంచినీటి సమస్య ఉన్నాయని సమయానికి భోజనం పెట్టడం లేదని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చినప్పుడు ప్రిన్సిపాల్ గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల గౌరవంగా ఉండాలని ప్రిన్సిపాల్‌ను కోరారు. సమస్యలను నెల రోజుల వ్యవధిలో పరిష్కరిస్తానని ప్రిన్సిపాల్ కవిత తల్లిదండ్రులకు హామీ ఇవ్వడంతో తల్లిదండ్రులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు టి.కుమారస్వామి, రాష్ట్ర నాయకులు కొండ్ర లావణ్య, అనంతుల కల్పనతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవ తెలంగాణ- రాయపోల్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ 1999-2000 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం రాయపోల్ మండల కేంద్రం జీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో రాయపోల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మేము రాయపోల్ గ్రామంలో పదవ తరగతి పూర్తయిన తర్వాత మళ్లీ 24 సంవత్సరాల తరువాత ఈ విధంగా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మేము ఈ రోజు ఇంత గొప్ప స్థాయికి రావడానికి మా గురువులే కారణమని తల్లి, తండ్రి తరువాత ఎవరైనా గురువులను గౌరవించాలన్నారు. త్రిమూర్తులు అంటే తల్లి, తండ్రి, గురువు అన్నారు. మేము గురుదక్షణ కింద వారికి ఏమిచ్చినా కాని వారు రుణం తీర్చుకోలేమని తెలిపారు. ప్రతి వ్యక్తి తన జీవితంలో కత్తిపోటు తప్పిన గాని కలంపోటు తప్పదన్నారు. ఒక చిన్న అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ దేశ అత్యున్నత పదవి అయిన ప్రధాని, రాష్ట్రపతి వరకు ఎవరైనా పాఠశాలకు వెళ్లకుండా గురువుల చేత విద్య బుద్ధులు అభ్యసించకుండా సాధించలేమన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని అలాంటి గొప్ప ఉపాధ్యాయులు మాకు దొరకడం ఎంతో అదృష్టమని అన్నారు. మాకు తల్లిదండ్రులు జన్మనిచ్చి ఈ ప్రపంచానికి పరిచయం చేస్తే మేము ఇంత గొప్ప స్థాయికి ఎదగడానికి మా గురువులే కారణమన్నారు. జీవితాంతం మా గురువులకు రుణపడి ఉంటామని వారిని ఎల్లవేళలా గుర్తించుకుంటామని తెలియజేశారు. అలాగే గురువులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులందరినీ కలుసుకోవడం చాలా సంతోషకరం అన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు తమ కంటే ఉన్నత స్థాయికి ఎదిగితే దానికి మించిన గురుదక్షిణ లేదన్నారు. విద్యార్థులదరూ గొప్ప స్థాయికి ఎదిగి సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ డిపో లక్షే లక్ష్యం చాలెంజ్ విజేతలకు బహుమతులు

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



లక్షే లక్ష్యం చాలెంజ్లో విజేతలుగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ బీ. సురేఖ అన్నారు. ఆదివారం ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సీఐ బీ. సైదా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశానుసారం ఏప్రిల్, మే నెలలో ఎక్కువ నగదు ఆదాయం వచ్చిన డిపోల కండక్టర్ డ్రైవర్లను విజయతలగా గుర్తించాలని చెప్పారన్నారు వారి ఆదేశానుసారం డ్రైవర్ కండక్టర్లకు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న ఆర్టీసీ ఉద్యోగులకు పిల్లలకు బహుమతులు అందజేశామన్నారు.అత్యధిక ఆదాయం తెచ్చిన కండక్టర్స్‌శ్రీనివాస్, నాగేందర్, రాణి, రాందాసు, ఎంఎన్ రెడ్డి, డ్రైవర్లు, వలియొద్దీన్, ఎంఎస్ నారాయణ, నరేందర్, మూర్తి, శ్రీనివాస్‌లకు బహుమతి ప్రదానం చేశామన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన ఆర్టీసీ సిబ్బంది పిల్లలు సుప్రిత,అక్షిత, వర్షిణిలను ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక కార్యకంలో, కండక్టర్స్, ఎంఎస్ రెడ్డి, జేఆర్ రెడ్డి, స్వాతి, లక్ష్మయ, పీఎస్ రాణి నాగేందర్ రజిత, నాగరాజులను అభినందించమన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది, గ్యారేజ్ సిబంది,పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో ప్రజలకు అల్పాహారం అందించడం జరుగుతుందని లయన్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ పరమేశ్వరి చారి అన్నారు. ఆదివారం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌లో ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహార పంపిణీ గత 365 రోజుల నుంచి జరుగు తుందన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా ఒక సంవత్సరం ప్రతి రోజు అల్పాహారం పంపిణీ చేయడం అభినంద నీయ మన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షు లు నేతి శ్రీనివాస్ కు శాలువాతో సత్కరించి అభినంద నలు తెలిపారు. అనంతరం 2024 - 2025 సంవత్సరం నూతన కార్యవర్గం లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, సెక్రెటరీ అజయ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ దొంతుల సత్యనారాయణకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, లయన్ గుడాల రాధాకృష్ణ, లయన్ నాగేంద్రం, లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ టీచర్ నర్సింలు, లయన్ ఎల్లంరాజు, లయన్ సామా శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

సూచిక బోర్డు లేక అనేక ఇక్కట్లూ.....

- మలుపు రోడ్డు వద్దనే ఎన్నో ప్రమాదాలు
- ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్

నవతెలంగాణ-మిరుదొడ్డి





మలుపు రోడ్ల వద్ద సూచిక బోర్డులు లేకపోవడంతో తరచుగా ఎన్నో రోడ్డు ప్రమాణాలు మండలం ధర్మారం నుంచి మిరుదొడ్డికి వస్తున్న క్రమంలో సూచిక బోర్డులు లేకపోవడం మూలంగా ఆరేపల్లి గ్రామ శివారులో నేటికీ ఎన్నో తరచుగా ప్రమాదం జరిగితునే ఉన్నాయి. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామం నుంచి ఆరేపల్లి గ్రామం వైపు వెళ్లే ప్రధాన రోడ్డు మలుపు ఉన్నప్పటికీ అధికారులు సూచిక బోర్డు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో అదే మలుపు రోడ్డు వద్ద ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకోవడం జరిగిందన్నారు. సిద్దిపేటకు చెందిన యువకులు బైక్ పై వెళ్తూ ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొని తీవ్ర గాయాలకు గురి కావడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న మలుపు రోడ్ల వద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత అధికారుల స్పందించి వెంటనే సూచిక బోర్డు ఏర్పాటు చేయాలి అని ప్రయాణికులు ఆర్అర్బీ అధికారులు కోరుతున్నారు.

సాహిత్యముతో మనిషి అభివృద్ధి

- ప్రొఫెసర్ స్వర్ణాదేవి

నవ తెలంగాణ - సిద్దిపేట



సాహిత్యము ఎప్పుడూ మనిషి వృద్ధిని, అభివృద్ధిని కోరుతుందని ప్రొఫెసర్ సామ సువర్ణదేవి అన్నారు. ఆదివారం శ్రీవాణి సాహిత్య పరిషత్ దశమ వార్షికోత్సవం పట్టణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐకమత్యానికి పాటు పాడుతుందని, పురస్కారాలు కవుల కర్తవ్య దీక్షను మరింత పెంచి పోషిస్తాయని అన్నారు. మంచి సాహిత్యానికి పురస్కారాలు పునాది అవుతాయని అన్నారు. కవి డా. బాలయ్య మాట్లాడుతూ సాహిత్యం ప్రేరణ నిస్తుందని, పెందోట బాలసాహిత్య పురస్కారాలు అందుకున్న వారిని అభినందించారు. 11 మంది రచయితలు, కవులకు, బాలసాహిత్య నేతలకు, బాల కవులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఐదు పుస్తకాల ఆవిష్కరణ జరిగినాయి. తదనంతరము కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులకు ఘన సన్మానం చేశామని వ్యవస్థాపక అధ్యక్షులు పెందోట వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు పాల్గొన్నారు.

రావి ఆకుపై వరల్డ్‌కప్‌తో రోహిత్ శర్మ చిత్రం..

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఇండియన్ క్రికెట్ టీం.. టీ20 వరల్డ్ కప్ సాధించిన సందర్భంగా నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన లీఫ్ ఆర్టిస్ట్ శివకుమార్.. ఆదివారం రోజున రావి ఆకుపై వరల్డ్ కప్‌తో ఉన్న రోహిత్ శర్మ చిత్రపటాన్ని వేశారు. వరల్డ్‌కప్‌తో పాటు జయహో భారత్ నినాదంతో చిత్రాన్ని గీశారు. ఈ సందర్భంగా ఇండియా టీముకు.. అలాగే ప్రతీ భారతీయుడికి ఈ సందర్భంగా శివకుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

